# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా


RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 241 | బుధవారం 27 -08 -2025 | పేజీలు : 12 | వెల-3


**కుటుంబ ప్రగతికి విఘ్నాలు తొలగాలని చంద్రబాబు ఆకాంక్ష**

**లక్ష్య సాధనలో ఎలాంటి ఆటంకాలు రాకూడదని వ్యాఖ్య**

**భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్న ప్రజలకు శుభాలు కలగాలి**

**గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థన**

వినాయక చవితి (ఆగస్టు 27) పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ శుభ సందర్భంగా చంద్రబాబు తన సందేశాన్ని వెలువరిస్తూ, ప్రజలు నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా చేరుకోవాలని మనసూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ఆ గణనాథుడు అందరినీ అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వాడవాడలా మండపాలను ఏర్పాటు చేసి, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య గణేశుడిని పూజిస్తున్న భక్తులకు సకల శుభాలు కలగాలని ఆ వినాయకుడిని ప్రార్థిస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. ఈ పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలను నింపాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్,
తెలంగాణ ప్రజలకు
పాత్రికేయులకు,
ప్రకటన కర్తలకు
శ్రేయూభిలాషులకు
వినాయక చవితి
శుభాకాంక్షలు

ఎడిటర్ : మహేష్ యాదవ్




## అంతరాష్ట్ర దొంగలు అరెస్టు

2లో



నంద్యాల, కర్నూలు, ప్రకాశం, గుంటూరు, సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో

## ఏపీఎస్ఆర్టీసీలో పదోన్నతులకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్



**డ్రైవర్లు, కండక్టర్లు సహా 3,000 మందికి లబ్ధి**

**సిబ్బంది చిరకాల కోరిక నెరవేర్చిన ప్రభుత్వం**

**సీఎం, రవాణా మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ సంఘాలు**

2లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) ఉద్యోగుల చిరకాల స్వప్నం నెరవేరింది. ఎంతోకాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించిన దస్త్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదముద్ర వేశారు. ప్రభుత్వ తాజా నిర?యంతో సంస్థలో పనిచేస్తున్న దాదాపు 3,000 మంది అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు లభించనున్నాయి. ఈ నిర?యంతో డ్రైవర్లు, కండక్టర్ల నుంచి మొదలుకొని గ్యారేజీ సిబ్బంది, సూపర్‌వైజర్ల వరకు వివిధ కేడర్లలో అర్హులైన సిబ్బందికి ప్రయోజనం చేకూరనుంది.

# తెలుగు ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

## రాహుల్.. ప్రియాంక.. మధ్యలో రేవంత్!



బిహార్‌లో అత్యంత ప్రాధాన్యమిచ్చిన కాంగ్రెస్ అగ్రనేతలు

ఢిల్లీ నుంచి వారితోపాటు ప్రత్యేక విమానంలో ప్రయాణం

రాహుల్, ప్రియాంకతో కలిసి ఓటర్ అధికార్ యాత్రలో..

బిహార్ ఎన్నికల్లో పార్టీ పరిస్థితిపై రాహుల్‌గాంధీతో చర్చ

తెలంగాణలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపైనా!

రేవంత్‌తోపాటు పాల్గొన్న మహేశ్‌గౌడ్, మంత్రులు

2లో

'ఓటర్ అధికార్ యాత్ర'లో పాల్గొనేందుకు వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి.. ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. మంగళవారం ఢిల్లీ నుంచి బిహార్ రాష్ట్రంలోని దర్భంగా వరకు ప్రత్యేక విమానంలో వెళ్లిన ఇద్దరు నేతలు.. రేవంత్‌రెడ్డిని కూడా వెంటబెట్టుకుని వెళ్లారు. ఓటర్ అధికార్ యాత్రలో కూడా రాహుల్, ప్రియాంకతోపాటే ప్రత్యేక వాహనంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. తనకు ఇరువైపులా.. రాహుల్, ప్రియాంకతో ఆ యాత్రలో రేవంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కాగా, ప్రత్యేక విమానంలో ప్రయాణిస్తున్నప్పుడు.. రేవంత్‌తో బిహార్ ఎన్నికలు, తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై రాహుల్‌గాంధీ ముచ్చటించారు.

## దివ్యాంగులతో ఆటలా?

### కూటమి ప్రభుత్వంపై యాంకర్ శ్యామల ఫైర్

**దివ్యాంగుల పెన్షన్లకు రీ-వెరిఫికేషన్ పై వైసీపీ విమర్శ**

**ప్రభుత్వ తీరు అంగవైకల్యాన్ని వెక్కిరించేలా ఉందన్న శ్యామల**

**రాష్ట్రంలో దివ్యాంగుల ఆత్మహత్యలపై తీవ్ర ఆందోళన**

**పల్నాడు జిల్లాలో దివ్యాంగుడి ఆత్మహత్య ఘటన ప్రస్తావన**

**దివ్యాంగుల ప్రాణాలతో చెలగాటమాడొద్దని ప్రభుత్వానికి హితవు**

**చంద్రబాబును ఈ పాపం వదలదంటూ తీవ్ర వ్యాఖ్యలు**

2లో



రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షన్ల కోసం ప్రభుత్వం చేపడుతున్న రీ-వెరిఫికేషన్ ప్రక్రియ వారి ప్రాణాల మీదకు తెస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్ర ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వ వైఖరి కారణంగానే దివ్యాంగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## ఐపీఎస్ సంజయ్ లొంగుబాటు

**ఫైర్ నిధుల దుర్వినియోగం కేసులో రిమాండ్**

2లో

**వారం కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ పిటిషన్**

**మధ్యంతర బెయిల్ కోసం సంజయ్ వినతి**



సీఐడీ మాజీ చీఫ్ ఎన్.సంజయ్ విజయవాడ ఏసీబీ కోర్టులో మంగళవారం లొంగిపోయారు. ఆయనకు న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. వైసీపీ హయాంలో ఆయన సీఐడీ చీఫ్‌గా వ్యవహరించిన సమయంలో ఎస్సీ, ఎస్టీలకు అవగాహన సదస్సుల నిర్వహణ పేరుతో ప్రభుత్వ సొమ్మును స్వాహా చేశారని ఏసీబీ అభియోగం మోపింది. అలాగే ఆయన అగ్నిమాపక శాఖ డీజీగా ఉన్నప్పుడు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాల(ఎన్‌వోసీ) జారీలోనూ, వెబ్‌సైట్, యాప్ రూపకల్పనలోనూ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఏసీబీ కేసు నమోదు చేసింది. దీనిపై సంజయ్ హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందినప్పటికీ, సుప్రీంకోర్టు కొట్టివేసింది. మూడు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. దీంతో ఆయన మంగళవారం తన న్యాయవాదులతో కలిసి విజయవాడలోని ఏసీబీ కోర్టుకు వచ్చారు.

## పేర్ని నానిపై కేసు నమోదు

2లో

ఏలూరు త్రీటౌన్ పీఎస్ లో కేసు నమోదు

పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పేర్ని నాని పేర్ని నాని వ్యాఖ్యలను ఖండించిన నూజివీడు డీఎస్పీ



## మట్టి వినాయకుడిని పూజించండి... పర్యావరణాన్ని కాపాడండి:

**గణనాధుని భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్**

**వినాయక చవితిని ప్రపంచంలోని హిందువులంతా ఒక్కటిగా జరుపుకుంటారన్న పవన్ కల్యాణ్**

**ప్రజల శుభ కార్యక్రమాలకు విఘ్నాలు కలగకకుండా చూడాలని ఆ పార్వతీ తనయుడిని వేడుకుంటున్నానన్న పవన్ కల్యాణ్**



వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వినాయక చవితి విశిష్టతను వివరించారు.

# ముత్యం ధార జలపాతం వద్ద తప్పిపోయిన వరంగల్ యువకుడు.






**- రాత్రంతా అడవిలో గాలింపు.**

**- సురక్షితంగా కాపాడిన ఫారెస్ట్ శాఖ అధికారులు.**

ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 26( పల్లె వెలుగు) ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని,వీరభద్రవరంముత్యం ధార జలపాతం ను పర్యటకుల సందర్శనలను అటవీ శాఖ నిషేధించింది. వీరభద్రారం వద్ద అడవికి వెళ్లే మార్గాలను మూసివేసి ఫారెస్ట్ శాఖ కాపలా తోపాటు నిఘాను ఏర్పాటు చేసి, సిబ్బంది తో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ప్రమాదకరమైన అడవిలో ఉన్న జలపాతం సందర్శను కొంతమంది, పట్టణ ప్రాంత యువకులు ఫారెస్ట్ శాఖ అధికారులు, సిబ్బంది కళ్ళు కప్పి దొంగ దారిన జలపాతం సందర్శిస్తూ, అడవిలో తప్పిపోయి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ నగరానికి చెందిన అబ్రర్ హుస్సేన్ అనే యువకుడు, వీరభద్రవరం నిషేధిత ముచ్చుందార జలపాతానికి సోమవారం ఒక్కడే వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో కాలుజారి బండలపై పడటంతో స్వల్పంగా గాయపడ్డాడు. స్వల్పంగా గాయాలయ్యాయి. అప్పటికే బాగా చీకటి పడటంతో, అడవిలో నుండే డయల్ హండ్రెడ్ కు ఫోన్ చేసినట్లు సమాచారం. ఈ మేరకు వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ అధికారులకు డయల్ 100 నుండి సమాచారం వచ్చింది. ఈ మేరకు వెంకటాపురం ఫారెస్ట్ డివిజనల్ అధికారి ధ్వాలియా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్. వంశీక ృష?, ఆయా సెక్షన్ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు సిబ్బందిని అప్రమత్తం చేశారు. తప్పిపోయిన యువకుడు అబ్రర్ హుస్సేన్ ఫోన్ లొకేషన్ ఆధారంగా, చీకట్లో అడవిలో సిబ్బంది తెల్లవారులు గాలింపు చేశారు. చిట్ట చివరకు మంగళవారం వేకువజామున తప్పిపోయినపోయిన వరంగల్ యువకుడు సురక్షితంగా, క్షేమంగా వెంకటాపురం ఫారెస్ట్ గెస్ట్ హౌస్ తరలించారు. వాటర్, ఆహారం అందించి, ప్రధమ చికిత్స నిర్వహించి, యువకుడి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. అటవీ శాఖ నిషేధించిన జల పాతాన్ని సందర్శించి, తప్పిపోయిన అబ్రర్ హుస్సేన్ వరంగల్ లో బతప్పిపోయి పూర్తి చేసి పీజీ చదివేందుకు ప్రిపేర్ అవుతున్నట్లు సమాచారం. కాగ గత నెలలో మహితాపురం నూగురు జలపాతాన్ని వరంగల్ ప్రాంతానికి చెందిన ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు అడవిలో తప్పిపోవడంతో, డయల్100 సమాచారంతో పోలీస్ శాఖ, అటవీ శాఖ సంయుక్తంగా అడవిలో గాలించి సురక్షితంగా కాపాడారు. సందర్శను నిషేధించిన, దొడ్డి దారిన ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు అడవిలో తప్పిపోయి వార్తలు బ్రేకింగ్ న్యూస్ గా రాష్ట్రవ్యాప్తంగా మీడియా మాధ్యమాలలో ప్రసారాలు జరిగాయి. అటవీ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా గాలింపులతో ప్రాణాపాయం నుండి సురక్షితంగా ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థుల బయటపడ్డ సంఘటన మరువక ముందే,వీరభద్రవరం ముత్యం ధార యువకుడి సంఘటన వెలుగులోకి వచ్చింది. నిషేధిత జలపాతానికి యువకుడిని కాపాడేందుకు ,రాత్రంతా అడివిలో అధికారులు, సిబ్బంది గాలింపుతో సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ఎఫ్. డి.ఓ. ధ్వాలియా పర్యవేక్షణలో, వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్. వంశీక ృష? ఆధ్వర్యంలో అడవిలో గాలింపు కోసం, అధికారులను సిబ్ందిని అప్రమత్తం చేశారు. సెక్షన్ ఆఫీసర్లు దేవయ్య, శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పవన్ హర్ష, పాలెం బీట్ ఆఫీసర్ శేషు,మరియు బేస్ క్యాప్ సిబ్బంది, తప్పిపోయిన వరంగల్ యువకుడిని క్షేమంగా బయటికి తీసుకువచ్చి కాపాడంపట్ల పలువురు వారిని అభినందిఃచారు.

# ఆర్టీఐ, లోకాయుక్త, ఎచ్చార్సీలో ఉన్న పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలి





**సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేసిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి సాగదీత ప్రక్రియను మానుకోవాలి. తూతూ మంత్రంగా విచారణ చేస్తే ప్రజల విశ్వాసాన్ని కోల్పోతారు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమావేశంలో ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**

కొంపల్లి (మేడ్చల్) పల్లె వెలుగు ఆగస్టు 26 : ప్రజా సమస్యల పరిష్కారంలో ఆర్టిఐ, లోకాయుక్త, హెచ్ఆర్సి న్యాయ విచారణ సంస్థలు తమ పరిధిలో ఉన్న పెండింగ్ ఫైళ్లను సత్వరమే పరిష్కరించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వాల కాలం నుండి సామాన్య మానవునికి న్యాయం లభించడానికి అవకాశం లేకుండా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయ సంస్థలను నిర్వీర్యం చేశారని ఆయన అన్నారు. ఎన్ హెచ్ ఆర్ సి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మద్రపు నాగర్జునరావు అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ సంస్థలలో అనేక ఫిర్యాదులు కొన్ని సంవత్సరాల నుండి పరిష్కరించకుండా న్యాయవ్యవస్థను భ్రష్టు పట్టించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు విభాగాలలో కమిషనర్లను నియమించడం వల్ల సామాన్య ప్రజానీకానికి న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా న్యాయ విచారణ సంస్థలు పెండింగ్లో ఉన్న ఫిర్యాదులను పరిష్కరించి జాప్యం చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పాలనపరంగా ఉన్న లొసుగులను గుర్తించి వాటి పరిష్కారం కనుగొన్నప్పుడే ప్రజాపాలన సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన తెలిపారు. న్యాయవ్యవస్థలు పటిష్టంగా లేనప్పుడే రోజు రోజుకు అధికార వ్యవస్థలో అవినీతి అక్రమార్కులు పెరిగిపోయారని, ఎన్ని చర్యలు తీసుకున్న తూతూ మంత్రంగానే పరిగణిస్తున్నారని ఆయన తెలిపారు. న్యాయవ్యవస్థలో కఠినమైన చట్టాలు, తీర్పులు, చర్యలు వచ్చినప్పుడే సమాజాభివ ృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ సందరరేగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కమిటీ పనితీరుపై ఆయన జిల్లా నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మిడాల మురళి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వాల్మీకి శోభారాణి, ఉపాధ్యక్షులు ఎస్ వి సురేష్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు, మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి వెంకటేష్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు సూరెడ్డి నవీన్ రెడ్డి, లావణ్య, జాయింట్ సెక్రటరీ సునీతరెడ్డి, అధికార ప్రతినిధి దుర్గ పాండే, బొమ్మగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురికి జిల్లాలోని పలు మండల కమిటీల నియామకాలను అందించారు.

# కేసముద్రం సింగిల్ విండో పాయింట్ కు వచ్చిన 222 బస్తాల యూరియా



వ్యవసాయ అధికారులు, పోలీసుల సమక్షంలో మంగళవారం పంపిణీ చేశారు. కేసముద్రం సింగిల్ విండో ఆధ్వర్యంలో కేసముద్రం, మహమూద్ పట్నం, కోరుకొండపల్లి పరిసర గ్రామ రైతులకు పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి రైతుకు ఒక బస్తా చొప్పున పంపిణీ చేశారు. ఈ పంపిణి కార్యక్రమానికి మహబూబాబాద్ డివిజన్ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్ లు హాజరై యూరియా నిల్వలను తనిఖీ చేసి, బస్తాల పంపిణీని పరిశీలించి, రైతులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నానో యూరియా వివిధ పంటలలో పై పాటుగా పిచికారీ చేయడం అలవాటు చేసుకోవాలని, ఇది కూడా గుళికల యూరియా లాగ పని చేస్తుందని, యూరియా కోసం ఎవరు అధైర్య పడకూడదని సూచించారు. మండలానికి విడతల వారీగా యూరియా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, వ్యవసాయ శాఖ అధికారులు, కేసముద్రం స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఆయా క్లస్టర్ ల వ్యవసాయ విస్తరణ అధికారులు, పిఏసిఎస్ సీఈఓ లు, పోలీస్ సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు యూరియ, ఎరువులు అందించడంలో ప్రభుత్వాలు విఫలం.

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్.




కేసముద్రం, ఆగస్ట్ 26( పల్లె వెలుగు

:రైతాంగానికి సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం, ఇనుగుర్తి సంయుక్త మండలాల సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కేసముద్రం తహశీల్దార్ కు రైతు సమస్యల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం, ఇనుగుర్తి సంయుక్త మండలాల సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి కొట్టం అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన రోజునుండి ఈరోజు వరకు పంటలకు అవసరమైన యూరియా దొరకక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం మాకేం సంబంధం లేనట్టుగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోటానికే పరిమితమయ్యారు తప్ప యూరియాను అందించడంలో పరిష్కార మార్గాన్ని చూపటంలో విఫలమయ్యారే తప్ప రైతాంగానికి చేసేది ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువులు, యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం, ఇనుగుర్తి సంయుక్త మండలాల ఎస్ డి ఎల్ సి నాయకులు బట్టు నాగేశ్వరరావు, వాంకుడోత్ హథిరాం, బొమ్మగాని వెంకన్న, నూకల లింగస్వామి, అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల నాయకులు అంబటి నాగమల్లు, ఐఎఫ్టియు నాయకులు బెజ్జంకి బ్రహ్మాచారి, బండి రాజు, సిహెచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమ విహారి సంచలన నిర్ణయం

టీమిండియా క్రికెటర్ హనుమ విహారి సంచలన నిర?యం తీసుకున్నాడు. దేశవాళీ క్రికెట్లో ఇప్పటివరకు ఆంధ్రా క్రికెట్ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన హనుమ విహారి ఇకపై త్రిపుర జట్టుకు ఆడాలని నిర?యించుకున్నాడు. ఈ విషయాన్ని అతడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు.




# ఏపీఎస్ఆర్టీసీలో పదోన్నతులకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

చాలా ఏళ్లుగా పదోన్నతులు లేక ఒకే హోదాలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇది ఎంతో ఊరటనిచ్చే అంశమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వ నిర?యం తమ కుటుంబాల్లో సంతోషాన్ని నింపిందని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పదోన్నతులకు పచ్చజెండా ఊపడంపై ఉద్యోగ సంఘాల నేతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి చంద్రబాబు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ), ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు.

## దివ్యాంగులతో ఆటలా? కూటమి ప్రభుత్వంపై యాంకర్ శ్యామల ఫైర్

ఈ క్రమంలో సీఎం చంద్రబాబుకు శాపనార్థాలు పెట్టారు. పెన్షన్ పొందాలంటే దివ్యాంగులు తమ అంగవైకల్యాన్ని మళ్లీ నిరూపించుకోవాలని ప్రభుత్వం చెప్పడం దారుణమని ఆమె మండిపడ్డారు. కళ్లెదుట కనిపిస్తున్న వైకల్యాన్ని రీ-వెరిఫికేషన్ పేరుతో అవమానించడం సరికాదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ తీరు వారిని మానసికంగా తీవ్ర క్షోభకు గురిచేస్తోందని అన్నారు.ఇటీవల పల్నాడు జిల్లా ముప్పాళ్ల గ్రామంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద రామలింగారెడ్డి అనే దివ్యాంగుడు ఆత్మహత్య చేసుకున్న ఘటనను ఆమె గుర్తుచేశారు. అలాగే, కొద్ది రోజుల క్రితం మరో దివ్యాంగుడి కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ప్రభుత్వంలో చలనం రావాలంటే ఇంకా ఎంతమంది దివ్యాంగులు ప్రాణాలు అర్పించాలని ఆమె ప్రశ్నించారు. “దివ్యాంగులతో ఆటలా? చంద్రబాబు గారూ, ఈ పాపం మిమ్మల్ని ఊరికే వదలదు” అంటూ ఆమె తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే ఈ వేధింపులు ఆపి, దివ్యాంగులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## రాహుల్.. ప్రియాంక.. మధ్యలో రేవంత్!

ఎన్నికల సందరరేగా ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే అంశం ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు. దీనిపై మంత్రుల కమిటీ నియామకం, న్యాయ నిపుణుల సూచన మేరకు ముందుకెళ్లాలని టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీలో నిర?యం తీసుకున్న విషయాన్ని రాహుల్‌కు సీఎం రేవంత్ వివరించారు. దీనిపై ఈ నెల 30న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో నిర?యం తీసుకోనున్నట్లు చెప్పారు. కాగా, ఓటరు అధికార యాత్రలో తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డితోపాటు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. యాత్ర ముగిసిన తర్వాత.. దరరేగా విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో సీఎం, మంత్రులు హైదరాబాద్‌కు చేరుకున్నారు.

# పేర్ని నానిపై కేసు నమోదు

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై ఏలూరు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, దెందులూరు నియోజకవర్గంలో విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం వంటి ఘటనలకు సంబంధించి కేసు నమోదు చేశారు. మరోవైపు పోలీసులపై పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను నూజివీడు డీఎస్పీ ఖండించారు.

# ఐపీఎస్ సంజయ్ లొంగుబాటు

న్యాయాధికారి పి.భాస్కరరావు సంజయ్‌కు వచ్చే నెల తొమ్మిదో తేదీ వరకు రిమాండ్ విధించారు. దీంతో ఆయన్ను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. కాగా.. ఈ కేసులో మరింత లోతుగా విచారించేందుకు సంజయ్‌ను వారం రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కోర్టులో పిటిషన్ వేశారు. ఆయన గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారని, మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని సంజయ్ తరఫు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. ఆయనకు ఏషియన్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స జరిగిందంటూ సంబంధిత రిపోర్టులను కోర్టుకు సమర్పించారు. మధ్యంతర బెయిల్‌పై కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీని.. కస్టడీపై కౌంటర్ వేయాలని సంజయ్ తరఫు న్యాయవాదులను ఆదేశిస్తూ న్యాయాధికారి విచారణను ఈ నెల 29వ తేదీకి వాయిదా వేశారు. మరోవైపు.. జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సంజయ్‌కు జైలు అధికారులు 7971 నంబర్‌ను కేటాయించారు.

**దళితుల సొమ్ము స్వాహా** దళితులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఇచ్చిన నిధులు స్వాహా చేసిన సీఐడీ మాజీ ఏడీజీ ఎన్.సంజయ్.. అంతకు ముందు అగ్నిమాపక శాఖలో ఉన్నప్పుడు..ఎన్‌వోసీలు ఆన్‌లైన్‌లో జారీ చేసేందుకు మొబైల్ యాప్ అభివ ృద్ధి, నిర్వహణ, ట్యాబ్‌ల కొనుగోళ్లలో రూ. 1.19 కోట్ల అవినీతికి పాల్పడినట్లు తేలింది. దీనిపై టీడీపీ కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విజిలెన్స్-ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం జరిపిన విచారణలో ఆయన అవినీతి బాగోతం బయటపడింది. సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. మరోవైపు అగ్నిమాపక శాఖలో కూడా ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడి బిడ్ రిగ్గింగ్, టెండర్లు కట్టబెట్టడంలో పక్షపాత ధోరణి అవలంబించినట్లు తేలింది. సౌత్రికా టెక్నాలజీస్‌కు యాప్ అభివ ృద్ధి పేరుతో బిల్లులు చెల్లించి రూ.59.93 లక్షలు దుర్వినియోగం చేసినట్లు విజిలెన్స్ గుర్తించింది. ‘అగ్ని-ఎన్‌వోసీ’ వెబ్‌సైట్ రూపకల్పన, యాప్ అభివ ృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కోసం 2023 జనవరిలో టెండర్లు పిలిచారు. ముందే ఎంపిక చేసుకున్న మూడు సంస్థలతో బిడ్లు వేయించి ఎల్-1గా సౌత్రికా టెక్నాలజీస్ బిడ్‌ను ఖరారు చేశారు. మొత్తం రూ.2.29 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టులో పనులు జరగకుండానే రూ.59.93 లక్షలు చెల్లించేశారు. మార్కెట్ ధరకన్నా ఎక్కువకు ట్యాబ్‌ల కొనుగోలు, బిడ్ వేసిన సంస్థకు నిబంధనలు అతిక్రమించి బిల్లులు చెల్లించడం వెనుక అవినీతి జరిగిందని విజిలెన్స్ స్పష్టం చేసింది. దీంతో ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది. హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వగా, ప్రభుత్వ విజ్ఞప్తితో దానిని సుప్రీంకోర్టు రద్దుచేసింది. లొంగుబాటుకు 3 వారాలు గడువిచ్చింది. దరిమిలా మంగళవారం ఏసీబీ కోర్టులో ఆయన లొంగిపోయారు.

# అంతరాష్ట్ర దొంగలు అరెస్టు



పలు కేసుల్లో నిందితులుగా ఉన్న నలుగురు అంతర్రాష్ట్ర దొంగలను నంద్యాల పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా వివరాలు వెల్లడించారు. వీరి కదలికలపై నిఘా ఉంచిన పాణ్యం, సీసీఎస్ పోలీసులు మంగళవారం పిన్నాపురం వద్ద అదుపులోకి తీసుకున్నారు. విచారణలో పలు కేసుల్లో నిందితులని తేలింది. వారి నుంచి రూ.10.85 లక్షల విలువైన 11 తులాల బంగారు నగలు, 21 తులాల వెండి, రూ.10 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు.

# రైతు ఇంటి నుంచి ప్రపంచ రికార్డు



**"కృషి, క్రమశిక్షణ, ప్రతిభ కలిస్తే సాధ్యం కానిది ఏదీ లేదని రుజువు చేసిన వ్యక్తి"**

**"ఒకరికి మార్గదర్శి... అందరికీ ఆదర్శం**

**"విద్యా సేవ, పరిశ్రమల్లో ప్రతిభ, సామాజిక బాధ్యత మూడు రంగాల్లో అగ్రగామి"**

**"తన విజయాలతోనే కాదు, ఇతరులను విజయవంతం చేసే ప్రేరణతో నిలిచిన మహనీయుడు"**

**"గ్రామం నుంచి గ్లోబల్ స్టేజ్కి - ప్రేరణ కాంతి వెలిగించిన శిఖరం"**

**"ప్రతిభను కష్టపడి మెరిపించిన వజ్రం డాక్టర్ నాగస్వామి నాయక్"**




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా బీ క్యాంప్ ప్రభుత్వ వ ృత్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ (%ఖీూజ%) డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ ు రైతు ఇంటి నుంచి మొదలైన ప్రయాణం, పరిశ్రమల్లో ప్రతిభ, విద్యారంగంలో అగ్రగామిత్వం, ప్రపంచ రికార్డు%ళొ% ఇప్పుడు వరుసగా రెండు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పురస్కారాలు. ఆయన జీవితం నేటి యువతకు సూర్తిగా నిలిచాయి దీనిపై "దిశ" స్పెషల్ స్టోరీ... తన విజయానికి తన తల్లిదండ్రులు సూర్తిదాయకమని తల్లిదండ్రుల ప్రోత్సాహం లేకుంటే ఇంతటి స్థాయిలో ఉండేవాడిని కాదని తెలిపారు.

**రైతు కుటుంబం నుంచి విద్యా శిఖరం వరకు** నంద్యాల జిల్లా వెలుగోడు గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన డాక్టర్. ఎస్ నాగస్వామి నాయక్ గారు, చిన్నప్పటి నుంచే కష్టపడి చదువుకుని గ్రామం పేరు ప్రఖ్యాతులు పొందే లక్ష్యంతో ముందుకు సాగారు. తండ్రి సుగాలి నాగన్న వెలుగోడు లో ఎస్.ఎన్.ఎస్.ఆర్ డిగ్రీ కాలేజీలో ల్యాబ్ అటెండర్, తల్లి సుగాలి నాగమ్మ గారు రైతురాలు జీవనం కొనసాగిస్తున్నారు. డాక్టర్ ఎస్ నాగ స్వామి నాయక్ వెలుగోడులో పదవ తరగతి అనంతరం వొకేషనల్ డిప్లొమా, ఆపై మదనపల్లి జీ.ఎం.ఆర్ పాలిటెక్నిక్‌లో మెకానికల్ ఇంజనీరింగ్, తిరుపతిలో బి.టెక్,



హైదరాబాద్‌లోని (సిపేట్) నుంచి ఎం.టెక్ (ప్లాస్టిక్ టెక్నాలజీ), కుప్పం ద్రావిడ యూనివర్సిటీ నుంచి ఎంఏ (ఇంగ్లీష్) పూర్తి చేశారు. 2009లో కోవెలకుంట్ల లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం పొందారు. 2016లో జేఎస్ఐఎన్ (%జీూ×చీ%) ఇంగ్లీష్ విభాగంలో చేరి, 2021లో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ శ్రీశైలంలో పనిచేశారు. 2021 నుంచి 2025 వరకు కర్నూలు వొకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా విశేష సేవలు అందిస్తున్నారు.

**పరిశ్రమల నుంచి విద్యారంగం వరకు** సుధాకర్ పాలిమర్స్, వాఝ్ఞ్ఞే ఆటోమేట్ లిమిటెడ్, %ూ+ూ, ూూ×, ×ు=జూ% వంటి జాతీయ, అంతర్జాతీయ కంపెనీల్లో ప్రొడక్షన్, క్వాలిటీ మేనేజ్‌మెంట్ విభాగాల్లో కీలక పదవులు నిర్వహించారు. దక్షిణాఫ్రికాకు వైన్ బాటిల్స్ తయారీ కోసం ప్లాస్టిక్ మెటీరియల్స్ టెస్టింగ్, కొత్త కెమికల్ ఫార్ములా ఆవిష్కరణ వంటి వినూత్న ప్రయోగాలు చేశారు. డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కాలంలో పలు సాగు ప్రాజెక్టుల్లో క్వాలిటీ మేనేజర్‌గా సేవలందించారు.

**వరుసగా అంతర్జాతీయ పురస్కారాలు** విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాల పెంపు, ఉపాధి అవకాశాల కల్పనలో చేసిన విశేష క ృషికి గాను ఈజిప్టు దేశంలోని అల్-హఫీజ్ అకాడమీ ఫర్ కల్చర్, పీస్, లిటరేచర్ అండ్ ఆర్ట్స్ సంస్థ నుంచి "మౌలానా అబుల్ కలాం ఆజాద్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ ఇంటర్నేషనల్ అవార్డు"ను బుధవారం అందుకున్నారు. 600 మందికి పైగా విద్యార్థులకు నైపుణ్యాభివ ృద్ధి శిక్షణ, స్వరా?ంధ్ర 2047 కార్యక్రమంలో ముఖ్యమంత్రి నుంచి ప్రశంసాపత్రం, 82.02% ఉత్తీర?త సాధన ఈ అవార్డుకు కారణమయ్యాయి. అదే విధంగా, మైక్స్ ఇంటర్నేషనల్ మరియు నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్తంగా ప్రదానం చేసిన "ఇంటర్నేషనల్ మదర్



థెరిసా సేవ పురస్కార్"ను ఇటీవల ఇ-మెయిల్ ద్వారా అందుకున్నారు. మార్చి 2025లో ఇంటర్మీడియట్ పరీక్షల్లో కళాశాల 82.02% ఉత్తీర?త, 2025-26 విద్యాసంవత్సరంలో ప్రథమ సంవత్సరానికి 328 మంది విద్యార్థుల చేర్పు ఈ అవార్డుకు ప్రాధాన్య కారణాలుగా నిలిచాయి.

**జాతీయ, అంతర్జాతీయ గౌరవాలు** ఇప్పటివరకు 38కి పైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్న ఆయనలో ముఖ్యమైనవి ు లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, %ఖూజీ% అబ్దుల్ కలాం అవార్డు, గోల్డెన్ నంది అవార్డు, చత్రపతి శివాజీ మహారాజ్ ఉత్తమ సేవా పురస్కార్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు, మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఉత్తమ ఇంజనీర్ అవార్డు, స్వామి వివేకానంద అంతర్జాతీయ అవార్డు, రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ అవార్డు ఫర్ ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్, యునైటెడ్ నేషన్స్ అకడమిక్ ఇంపాక్ట్ అవార్డు, నితి ఆయోగ్ "భారతీయ స్ఫూర్తి సేవా రత్న" ఉన్నాయి.ఏపీ హెచ్ఆర్డిఐ లో గ్రూప్-2 అభ్యర్థులకు శిక్షణ, 8 రాష్ట్రాల ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్లాస్టిక్ టెక్నాలజీ బోధన చేశారు. అంతర్జాతీయ జటర్ పత్రికలో వ్యాసం ప్రచురించి 20 దేశాలకు ఆలోచనలు చేరవేశారు.2024 ఆగస్టులో విద్యా సేవలకు గాను గెలాంట్రీ అవార్డు అందుకున్నారు. ప్లాస్టిక్ పైపుల కోసం కొత్త రసాయన ఫార్ములా రూపొందించారు.

**విద్యారంగంలో శ్రేష' ఫలితాలు** ప్రస్తుతం బీ క్యాంప్ ప్రభుత్వ వృత్తి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ, 2024-25లో 82% ఫలితాలు సాధించి "షైనింగ్ స్టార్ అవార్డు" అందుకున్నారు. విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో ఆయన క ృషి విశేషం.రైతు ఇంటి నుంచి చదువుతో, పరిశ్రమల్లో ప్రతిభతో, విద్యారంగంలో నాయకత్వంతో ప్రపంచ రికార్డు దాకా ఎదిగిన డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ జీవితం.. క ృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే విజయ శిఖరాలు అందుబాటులోనే ఉంటాయని చాటి చెప్పారు.



## పద్మశాలి కుల బంధువులకు, కర్నూలు ప్రజలకు నాగేంద్రుడు వినాయక చవితి శుభాకాంక్షలు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పద్మశాలి కుల బంధువులకు, కర్నూలు నగర ప్రజలకు, మరియు తన తోటి మిత్రులకు వినాయక చవితి పండుగ సందర్భంగా హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు నాగేంద్రుడు పండుగ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడు అందరి జీవితాల్లోని అడ్డంకులను తొలగించి, సుఖ సంతోషాలను, శాంతిని, శ్రేయస్సును ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ పండుగ మన సంస్క ృతి, సంప్రదాయాలను చాటి చెబుతుందని, అందరూ కలిసిమెలసి ఈ వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన పద్మశాలి కుల బంధువుల ఐక్యతను ప్రశంసించారు. అలాగే, వినాయకుడి మండపాలను ఏర్పాటు చేసి, పూజలు నిర్వహించిన భక్త బ ృందాలను ఆయన అభినందించారు. ఈ పవిత్రమైన పండుగ సూర్తితో ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సు కోసం క ృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు నాగేంద్రుడు కోరారు.

## యువతకు ఆదర్శం ఇమ్రాన్ సోదరులు.

**డిగ్రీ చదివి బెల్లం పానకం పప్పు బండి నిర్వహణ .**

**అభినందించిన జమాఆతె ఇస్లామీ నంద్యాల అమీర్ అబ్దుల్ సమద్.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్. చదివు ఉన్నా చదువు లేకున్నా నేడు చాలా మంది యువత కాలం వెలిబుచ్చడం, సెల్ ఫోన్ లలో టైమ్ పాస్ చేయడం ఫ్యాషన్ అయిపోయింది. కొంత మంది తల్లితండ్రులను వేధిస్తూ వయసు వచ్చిన పెద్దలపై ఆధారపడి జీవిస్తు కుటుంబానికి, సమాజానికి భారంగా తయారవుతున్నారు. అలాంటి యువతకు నంద్యాల రియాజ్,ఇమ్రాన్ సోదరులు ఆదర్శంగా నిలిచి కుటుంబ పోషణలో తమవంతు క ృషి చేస్తున్నారు. ఉద్యోగాలంటు కాలం గడపక, చిన్న పనులంటు సిగ్గు పడక ఆత్మవిశ్వాసంతో తమ కాళ్ళపై తాము నిలబడటానికి సిద్ధం అయ్యారు, టెక్కే గిరినాథ్ సెంటర్కు చెందిన ఇమ్రాన్ సోదరులు బెల్లం పానకం పప్పు తయారు చేసి బండి పై అమ్ముతున్నారు. తమ తండ్రి సోను పాపిడి అమ్మెవాడు,గత అయిదు సంవత్సరాల క్రితం మరణిస్తే ఇంటి పోషణ భారం తమపై వేసుకొని ముందుకు సాగుతున్నారు. తండ్రి అనుభవం పుణికి తెచ్చుకొని రోజు ఇంటి వద్ద 'బెల్లం పానకం పప్పు' తయారు చేసి స్థానిక పద్మావతి నగర్ లో నంది మిల్క్ సెంటర్ వద్ద బండి పై అద్దం బాక్స్ లో ఉంచి ఇమ్రాన్ విక్రయిస్తాడు. అన్న రియాజ్ ఇంటి వద్ద స్వేఛమైన బెల్లం పాకంలో వేరుశనగ పప్పు వేసి కమ్మని పానకం పప్పు తయారు చేస్తారు. వారి క ృషిని నిరాడంబర వ్యాపార సరళిని సందర్శించిన నంద్యాల జమాఆతె ఇస్లామీ హింద్ అధ్యక్షులు అబ్దుల్ సమద్ అభినందించారు. బెల్లం పానకం పప్పు టేస్టు వల్ల రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పది కేజీలు అమ్ముతామని, చాలా మంది ఆరోగ్యం, బలం కోసం రోజు వచ్చి తీసుకొని తింటారని, కొంత మంది పిల్లల కోసం తీసుకెళుతారని ఇమ్రాన్ తెలిపాడు. తమ దగ్గర బెల్లం పానకం పప్పు కేవలం కేజి రు. 240 ఉంటుందన్నారు. చాలా మంది ఆర్డర్లు కూడా ఇస్తున్నారని సోదరులు తెలిపారు. కొనుగోలుదారులను ఇమ్రాన్ సోదరులు చాలా మంచిగా పలకరిస్తు అందరి మన్ననలు పొందటం అభినందనీయమని అబ్దుల్ సమద్ ఆ యువకుల క ృషిని ప్రశంశిస్తు నేటి యువతకు ఇమ్రాన్ సోదరులు ఆదర్శం అన్నారు.

## మట్టి వినాయకులను పూజించండి.

**పర్యావరణాన్ని కాపాడండి. ఉచితంగా విగ్రహాల పంపిణీ.**




పల్లె వెలుగు నంద్యాల. సామాజిక ప్రచారం మాధ్యమం ఆధ్వర్యంలో ఈకో గణేశ్, గ్రీన్ గణేశ్ కాన్సెప్ట్‌ను ప్రోత్సహిస్తూశిల్పా మహిళా సహకార బ్యాంక్ చైర్పర్సన్, 36వా వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి నాగినీ రవి సింగారెడ్డి సహకారంతో ఉచిత వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక బేకర్స్ పార్క్ ప్రాంగణంలో నిర్వహించారు. కేవలం 2 గంటల్లో దాదాపుగా 1000 గణేశ్ మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శిల్పా మహిళా సహకార బ్యాంక్ డైరెక్టర్ పూరి?మ, మ్యానేజర్ హరిలీల రిబ్బన్ కట్ ప్రారంభించి వారు విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ పూరి?మ మాట్లాడుతూ గో గ్రీన్ గణేష్ నినాదంతో హాలో నంద్యాల్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమం హర్షించదగ్గ విషయం అన్నారు. యువతను మరియు పర్యావరణ హితాన్ని ప్రోత్సహించడంలో శిల్పా కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు, హాలో నంద్యాల వారు కోరిన వెంటనే వినాయక విగ్రహాలను స్పాన్సర్ చేసిన మా శిల్పా మహిళా సహకార బ్యాంక్ చైర్పర్సన్ నాగినీ రవిసింగారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఇన్స్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ సహజ సిద్ధంగా పొలాల్లో లభించే బంక మట్టితో వినాయక విగ్రహాలు తయారు చేసి నిమజ్జనం చేసే సందర్భంలో నీటిలో ఆరు గంటల్లో పూర్తిగా ,సులభంగా కరిగిపోయే విగ్రహాలు పంపిణీ చేస్తున్న హాలో నంద్యాల్ టీమ్ వారికి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రామ సంజీవరావు, ఆర్ ఐ మాధవి రెడ్డి,హాలో టీమ్ ప్రతినిధులు రాజా, మెహబూబ్ బాషా,అక్రమ్, చాంద్ బాషా పాల్గొన్నారు.



## సుబ్బరాయుడి మరణం సిపిఐ కి తీరని లోటు.



పల్లె వెలుగు నంద్యాల. సుబ్బరాయుడు నిన్న నాలుగు గంటలకు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు అన్నారు .సుబ్బరాయుడు గత పది సంవత్సరముల నుండి ఏఐటీయూసీ ఆటో యూనియన్ అబ్దుల్ కలాం ఆజాద్ సెంటర్లో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా డి హెచ్ పి ఎస్ పట్టణ సహాయ కార్యదర్శిగా సిపిఐ సలీం నగర్ శాఖ సహాయ కార్యదర్శిగా ఉంటూ ఉద్యమాలలో చురుకుగా పాల్గొనేవాడు. అలాంటి నాయకుడు మరణించడం సిపిఐ కి తీరని లోటు అని అన్నారు . ఈరోజు ఆళ్లగడ్డ తాలూకా జమ్ముల దీన్నే గ్రామంలో కనన సంస్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన భౌతిక కాయానికి ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహిమాన్, ఖాజా హుస్సేన్, బోలా, అబ్దుల్ కలాం, చంద్ర, షేక్ష, హుస్సేన్ పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రాభివ ృద్ధి తో పాటు ప్రజలందరి జీవితాల్లో శాంతి, ఐశ్వర్యం, ఆనందం నిండాలని కోరుకుంటున్నానన్నారు. గణనాథుడి దయతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలన్నారు.. పర్యావరణహిత గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి, పండుగను సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలని మంత్రి ఆకాక్షించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితారెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం రూ. 6,48,599 విలువైన చెక్కులను ఆమె లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన, తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కలెక్టర్ కార్యాలయం నుంచి అందిన ఈ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. వాటి వివరాలు:

గడ్డం సురేష్: రూ. 2,14,670/- వంగాల వెంకటేశ్వరమ్మ: రూ. 30,028/- కురువ పెద్ద మద్దిలేటి: రూ. 45,350/- సింగసని సుధాకర్ రెడ్డి: రూ. 18,000/-

ద్వారం గోపాల్ రెడ్డి: రూ. 40,295 గడిగరేవుల వెంకట శివరామయ్య: రూ. 51,272/- చిట్ల రామీ రెడ్డి: రూ. 52,000/- బోయ లక్ష్మిని దేవి (డెత్): రూ. 43,092/-

యగ్గోని ఉప్పరీ నారాయణమ్మ: రూ. 41,112/- ముని స్వరూప రాణి: రూ. 31,513/-

ఎల్లమ్మ (చైల్డ్): రూ. 81,267/- ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. పేద ప్రజలకు అండగా నిలవడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హామీ ఇచ్చారు.

## విద్యార్థులు కొత్త ఆవిష్కరణలపై దృష్టిపెట్టాలి



పాణ్యం,ఆగస్టు 26, పల్లె వెలుగు: నంద్యాల క్రాంతినగర్‌లోని ఏపీ మోడల్ స్కూల్ లో,శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల డేటా సైన్స్ విభాగం విద్యార్థులు, ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ సెల్ కోఆర్డినేటర్ సాదియా ఫాతిమా,విభాగాధిపతి రామాదేవి మేడమ్ ఆధ్వర్యంలో ఒకరోజు కృత్రిమ మేధస్సు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు క ృత్రిమ మేధస్సు రంగంలో కొత్త ఆవిష్కరణలను అర్థం చేసుకుని, స ృజనాత్మకతను అభివ ృద్ధి చేసుకునే విలువైన అనుభవాన్ని పొందారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు చాట్ జిపిటి, జెమిని ఏఐ,ఇన్‌వీడియో ఏఐ,లియోనార్డో ఏఐ వంటి ఆధునిక క ృత్రిమ మేధస్సు సాధనాలపై అవగాహన పొందారు. అంతేకాకుండా,వారు తమ పాఠ్యపుస్తకాలలోని గణిత సమస్యలను పరిష్కరించడం,భౌతిక శాస్త్రం మరియు జీవశాస్త్రం విషయాలపై చిత్రాలను స ృష్టించడం,అలాగే తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో వ్యాసాలను రూపొందించడం వంటి అనుభవాన్ని పొందారు. అదనంగా,జెమిని ఏఐ, ఇన్‌వీడియో ఏఐ సహాయంతో వీడియోలను తయారు చేసే అవకాశాన్ని విద్యార్థులు ఆస్వాదించారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రెండు అధునాతన యంత్రాలు ప్రారంభం




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్) బయో కెమిస్ట్రీ విభాగంలో రెండు అధునాతనమైన %ణఇఆజ 700ొాఖ% క్లినికల్ కెమిస్ట్రీ అనలైజర్ యంత్రాలను ప్రారంభించారు. ఈ యంత్రాలను కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా బయో కెమిస్ట్రీకి సంబంధించిన ఈ రెండు అధునాతన వైద్య పరికరాలను రూ. 1.20 కోట్ల విలువతో బ్యాక్ మ్యాన్ కంపెనీ వారు స్టాండ్ బై కింద స్పాన్సర్ చేశారని తెలిపారు. పేషెంట్ల రద్దీ ఎక్కువగా ఉన్నందున, త్వరితగతిన ఖచ్చితమైన రిపోర్టులు అందించడానికి

ఈ అధునాతన యంత్రాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ వైద్య పరికరాల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ఈ సహాయాన్ని అందించిన బ్యాక్ మ్యాన్ కంపెనీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బయో కెమిస్ట్రీ హెచ్ఓడి డాక్టర్ రూత్ లావణ్య మాట్లాడుతూ, ఆసుపత్రిలోని బయో కెమిస్ట్రీ విభాగానికి సహాయ సహకారాలు అందించినందుకు, అధునాతన వైద్య పరికరాలు రావడానికి ప్రధాన భూమిక పోషించినందుకు ఆసుపత్రి సూపరింటెండెంట్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ సింధు, ఇన్చార్జి సి.ఎస్.ఆర్.ఎం.ఓ. డాక్టర్ వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివబాల, డాక్టర్ మాధవి లత, అసిస్టెంట్ ప్రొఫెసర్ కృష్ణమోహన్, డాక్టర్ సుధాకర్, పీజీలు, ఏపీ బ్యాక్ కొల్టర్ మేనేజర్ దిష్విక పాల్గొన్నారు.

# కర్నూలు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు: ఎస్పీ విక్రాంత్ పాటిల్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి, మీడియా మిత్రులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రేపు (ఆగస్టు 27, బుధవారం) వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, వారి జీవితాల్లోని విఘ్నాలు తొలగి విజయాలు సిద్ధించాలని ఆయన ఆకాంక్షించారు.వినాయక చవితి ఉత్సవాలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలను శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, ఇతరులకు అసౌకర్యం కలగకుండా ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. వినాయక మండప నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి అనుమతులు తీసుకోవాలని, వారి సలహాలు, సూచనలు పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు.రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లు, మైకులు ఆపివేయాలని, విగ్రహాల వద్ద తాత్కాలిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా, రాత్రి వేళల్లో విగ్రహాల వద్ద ఒకరిని కాపలా ఉంచే బాధ్యత ఉత్సవ కమిటీ నిర్వాహకులదేనని, ఏదైనా సంఘటన తలెత్తితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. కర్నూలు జిల్లా మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొంటూ, కులమత భేదాలు లేకుండా అందరూ సోదర భావంతో పండుగ జరుపుకోవడానికి గణేష్ మహోత్సవ కమిటీ సభ్యులు, మేధావులు, మత పెద్దలు, రాజకీయ పార్టీలు, యువత, మీడియా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

### మండల వ్యవసాయ అధికారిని ప్రమీల



**దొర్నిపాడు ఆగస్టు 26 పల్లవి న్యూస్** మండల కేంద్రమైనదొర్నిపాడు గ్రామంలో గలఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారిని ప్రమీల తాసిల్దార్ సుభద్ర,తాసిల్దార్ సబ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి లు మంగళవారంతనిఖీ బృందం మండల పరిధి లోని శ్రీ విజయలక్ష్మి ఫెర్టిలైజర్స్ %ఁ% పెస్టిసైడ్స్ మరియు %ా.వీ% ఆగ్రో ఏజెన్సీస్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది.తనిఖీలో భాగంగాఎరువుల స్టాక్ రిజిస్టర్లు ఎరువుల లభ్యత అలాగే ఈ పాస్ మిషన్లు చెక్ చేయడం జరిగినది.ఎరువుల అమ్మిన వెంటనే రైతు వివరాలు ఈ పాస్ మిషన్ లో పొందుపరచాలని ,ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని వారన్నారు ప్రభుత్వం నిర?యించిన ధరలకే నాణ్యమైన ఎరువులను రైతులకు అందించాలనిడీలర్లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది దుకాణం యజమానులు పాల్గొన్నారు

## కొండాపురం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**దొర్నిపాడు ఆగస్టు 26 పల్లె వెలుగు న్యూస్** పొలం పిలుస్తుంది లో భాగంగాకొండాపురం,దొర్నిపాడు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులకు సమగ్ర ఎరువుల యాజమాన్యం,నానో యూరియా వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించారు.అలాగే మోతాదుకు మించి ఎరువులు వాడకూడదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు,వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారుల విస్తరణ పనులు త్వరలో ప్రారంభం

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

### ఆస్తి ప్రభావిత యజమానులకు పరిహారం త్వరగా అందించాలి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** .... నగరంలోని రహదారి విస్తరణ పనులను త్వరలో ప్రారంభించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఉస్మానియా కళాశాల వద్ద విస్తరణ పనులు చేపట్టాల్సిన రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కిడ్స్ వరల్డ్ కూడలి నుంచి బుధవారపేట బ్రిడ్జి వరకు మాస్టర్ ప్లాన్ (ఆర్డీపి-2) ప్రకారం రహదారి విస్తరణ చేపట్టాల్సి ఉందన్నారు. ఇందుకోసం ఆస్తి ప్రభావిత యజమానులకు పరిహారం త్వరలో అందిస్తామని, మొత్తం 740 మీటర్ల పొడవున పనులు జరుగుతాయని, దాదాపు 183 యజమానుల ఆస్తులు ప్రభావితమవుతాయి. నగరాభివృద్ధి కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, పరిహారం వీలైనంత త్వరగా అందిస్తామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మధుగోపాల్, ఎం. అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు... గణనాథుని కృపతో జిల్లా అభివృద్ధితో పాటు ప్రజలంతా సంతోషంగా ఉండాలని, వినాయకుడి ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని, చేపట్టే ప్రతి పనిలో విజయం చేకూరాలని కలెక్టర్ ఆకాంక్షించారు.. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మట్టి వినాయకుని విగ్రహాలతో పూజలు జరుపుకుని, సంతోషంతో పండగ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

## అంగన్వాడీ ఆయాకు ప్రమోషన్ నిరాకరణ.. కోర్టును ఆశ్రయించిన బాధితురాలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గుడికల్: పదవీ విరమణ చేసిన అంగన్వాడీ టీచర్ స్థానంలో తనకు ప్రమోషన్ ఇవ్వాలని కోరుతూ, 14 ఏళ్లుగా అంగన్వాడీ ఆయాగా పనిచేస్తున్న షేక్ పర్వజనా, ఐసీడీఎస్ ఉన్నతాధికారులకు అర్జీ సమర్పించారు. ఎమ్మిగనూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారులు తన ఫైలును ముందుకు పంపకుండా వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. గుడికల్ సెక్టార్లోని కందనాతి గ్రామానికి చెందిన పర్వజనా, తమ సెంటర్ టీచర్ అనారోగ్య కారణాల వల్ల రాజీనామా చేయడంతో, ఆ పోస్టుకు తనను నియమించాలని కోరుతున్నారు. తాను ఢిల్లీలోని ఒరియెంటల్ సెకండరీ స్కూల్ నుండి 10వ తరగతి వరకు చదువుకున్నానని, నిబంధనల ప్రకారం తనకు టీచర్ ప్రమోషన్ ఇవ్వాలని ఆమె తెలిపారు. గత 11 నెలలుగా అధికారులు తన అభ్యర్థనను పట్టించుకోవడం లేదని, ఈ అన్యాయంపై ఆమె ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు.

**కోర్టు ఆదేశాలు ఉన్నా.. పట్టించుకోని అధికారులు** పర్వజనా అభ్యర్థనపై ఏపీ హైకోర్టు 14493/2025 ఫైలింగ్లో ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారులు వాటిని సరిగా పరిశీలించడం లేదని ఆమె ఆరోపించారు. అధికారులు తన ప్రమోషన్ ఫైలును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారని, తనకు అన్యాయం చేస్తున్నారని పర్వజనా ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన పీడీ మేడం అయినా తన సమస్యను పరిష్కరించి, ప్రమోషన్ ఫైలుపై సంతకాలు చేయించి, న్యాయం చేయాలని పర్వజనా వేడుకున్నారు. కోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయని అధికారుల తీరుపై ప్రజల నుండి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ఘనంగా మదర్ థెరిసా జయంతి: నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు సిటీ: మదర్ థెరిసా 115వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈరోజు ఉదయం 11 గంటలకు సంకల్ బాగ్లోని మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు సిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిలాని భాష, కోడుమూరు కాంగ్రెస్ ఇంచార్జ్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎం. ఖాద్రి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మదర్ థెరిసా తన జీవితాన్ని పేదలు, అనాథలు, రోగుల సేవకు అంకితం చేశారని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కేంద్రాలను స్థాపించి, మానవత్వానికి నిలువుటద్దంగా నిలిచారని పేర్కొన్నారు. నోబెల్ శాంతి బహుమతి, భారతరత్న వంటి అత్యున్నత పురస్కారాలు అందుకున్న ఘనత మదర్ థెరిసా గారిదని, ఆమె సేవలు ఆదర్శనీయమని నాయకులు తెలిపారు.

## పెన్ను క్యాప్ మీద 60 సూక్ష్మ వినాయకులు




**నంద్యాల . ఆగస్ట్ 26 . (పల్లె వెలుగు ):**నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు రాష్ట్ర ప్రభుత్వ హంస అవార్డు గ్రహీత చింతలపల్లె కోటేష్ వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని పెన్ను క్యాప్ పై మైక్రో బ్రష్ ద్వారా వాటర్ కలర్ తో 60 సూక్ష్మ వినాయకులను వివిధ రూపాలలో 2 గంటల వ్యవధిలో అద్భుతమైన చిత్రాన్ని వేసి అబ్బుర పరిచారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ గత 21 సంవత్సరాల నుండి ప్రతి వినాయకచవితి పండుగకు గణేశుని చిత్రాలను వేస్తున్నాను అని తెలిపారు. ఈ సారి పెన్ను క్యాప్ పై సూక్ష్మ వినాయకులను వేశానన్నారు. ఈ చిత్రంలో గణనాధుడు భక్తులకు అభయ మిస్తున్నట్టు, ఓం ఆకారంలో గణపతులు, శంకు ఆకారంలో గణేశుడు, కాణిపాకం గణపతి, త్రిముఖ గణపతి, నాట్యభంగిమ లో గణపతి.ఇలా అనేక రూపాలతో 60 సూక్ష్మ గణనాధుల చిత్రాలను వేశారు. అనేక రూపాలతో దర్శనమిచ్చిన స్వామిని తన వాహనమైన ఎలుక స్వామిని భక్తితో మొక్కుతున్నట్టు కూడా వేశారు. స్వామిని అనేక పేర్లతో పిలుస్తారు. గణపతి,. గజాననా,గణేశుడు, విఘ్నే శ్వరుడు, లంభోదరుడు, ఏకదంతుడు, వక్రతుండ, బొజ్జ గణపయ్య, మహాకాయ ఇలా అనేక నామధేయుడుస్వామి.ప్రతి పేరుకు ఒక ప్రత్యేకత వుంది.గణపతి అంటే గణాలకు అధిపతి,గజనన అంటే ఏనుగు ముఖం కలవాడు,ఏకదంత అంటే ఒకే దంతం కలవాడు. విఘ్నే శ్వరుడు అంటే విఘ్నలను తొలగించేవాడు. ఇలా అనేక పేర్లతో స్వామిని పిలుస్తారు. సకల దేవతలు స్వామి ని పూజిస్తారు.ఏ కార్యక్రమం తలపెట్టిన ఏ పూజ చేసిన ముందుగా గణేశుని పూజించాలి.అందరికి వినాయకచవితి పర్వదిన శుభాకాంక్షలు. భక్తులందరికీ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను.

## యాక్సిడెంట్ లో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి 38,00,000/- రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ.

### ప్రమాద బీమా సౌకర్యం పొందాలంటే సిబ్బంది అందరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.

### జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ యూనిట్ నందు హోంగార్డుగా పనిచేయుచున్న ఎస్. మాలిక్ భాషా హోంగార్డ్ 208 విధులు ముగించుకొని వెళ్తున్న క్రమంలో ఆళ్లగడ్డ %ి% దొర్నిపాడు మధ్యలో యాక్సిడెంట్ కు గురికావడంతో 16-05-2025 న చనిపోవడం జరిగింది. సదరు హోంగార్డుకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండటంతో హోంగార్డు కుటుంబానికి పోలీస్ సాలరీ ప్యాకేజ్ కింద యాక్సిస్ బ్యాంక్ వారు 30,00,000/- లక్షల ప్రమాద బీమా కల్పించడంతోపాటు హోంగార్డు కూతురు మైనర్ కావడంతో 8,00,000/- లక్షల అదనంగా బీమా సౌకర్యం కల్పించడం జరిగింది. యాక్సిడెంట్ కు గురికాబడిన హోంగార్డు కుటుంబానికి ( భార్య హుస్సేన్ బి మరియు వారి పిల్లలకు) మొత్తం 38,00,000/-రూపాయలను నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు హోంగార్డ్ కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ , హోంగార్డ్ డిఎస్పి ప్రసాద్ ,యాక్సిస్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త మృతి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 26 :** బండి ఆత్మకూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఖత్తుం రమేష్ (38) మంగళవారం మృతి చెందారు. గత కొద్దికాలం నుండి రమేష్ సొరియాసిస్ వ్యాధితో బాధపడుతు ఉన్నాడు. గత కొద్ది రోజులుగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, టీడీపీ నాయకుడు నరసింహారెడ్డి సూచన మేరకు బూత్ కన్వీనర్ కావేటి సుబ్బయ్య రమేష్ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రమేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.

## నంద్యాల జిల్లా ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఫరూక్



**నంద్యాల. ఆగస్ట్ 26 . (పల్లె వెలుగు ):** నంద్యాల జిల్లా ప్రజలకు మంత్రి ఫరూక్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు...జిల్లా వాసులు విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు, ఆటంకాలు తొలగి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అభివృద్ధి పథంలో సాగాలని కోరుకుంటున్నానన్నారు...పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని సూచించిన ఆయన, మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు...

# నంద్యాల ప్రభుత్వం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.





## సదరన్ క్యాంపుల్లో దివ్యాంగులను ఇబ్బంది పెట్టవద్దని ఈ ఎన్ టీ వైద్యులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సలహా.

**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 26 . పల్లె వెలుగు ):**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులైన దివ్యాంగులందరికి సదరన్ క్యాంపుల ద్వారా మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చి నెలకు రూ. 6 వేల పెన్షన్ అందిస్తున్నారని, కొందరు ఈ ఎన్ టీ వైద్యుల అలసత్వం వల్ల సదరన్ క్యాంపుకు వచ్చిన దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారని, ఇలా చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం ఎలా నెరవేరుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.సదరన్ క్యాంపుకు వచ్చే వికలాంగులను ఎందుకు తిప్పుకుంటున్నారని, స్లాట్ బుక్ చేసుకోని ఆ తేదీననే వస్తే ఎందుకు పరీక్షలు చేయడం లేదని, కడప రిమ్స్ హాస్పిటల్ కు ఎందుకు రెఫర్ చేస్తున్నారని ప్రభుత్వ ఈ ఎన్ టీ డాక్టర్ ను ఎంపీ డాక్టర్ ప్రశ్నించారు. ఈ ఎన్ టీ విభాగంలో అవసరమైన ఆధునిక ఆడియో పరికరాలకు ఎంపీ నిధులు కేటాయిస్థానని, వారిని ఇబ్బంది పెట్టవద్దని, దివ్యాంగులను మీరు ఇబ్బంది పెడితే ప్రభుత్వంకు చెడ్డపేరు వస్తుందని, జాగ్రత్తలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచనలు చేశారు. ఎంపీ శబరి వెంట ఆసుపత్రిలో మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మదన్ మోహన్, ఆర్ ఎం ఓ డాక్టర్ వెంకటకృష?, ఈ ఎన్ టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జై బాకొశల్, డాక్టర్ సాహెల్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, రైల్వే జోనల్ వినియోగదారుల మెంబర్ ఎ. వెంకటరంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నివారణకు గంబుజియా చేపలు విడుదల



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 26**: మలేరియా వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది చర్యలు చేపడుతూ ఉన్నారు. బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాలువ గ్రామంలోని బావులలో కుంటలలో గంబుజియా చేపలను విడుదల చేశారు. దీనివల్ల గంబుజియా చేపలు డెంగ్యూ లార్వాలను తినేస్తాయి ప్రజలు మలేరియా డెంగ్యూ వ్యాధులకు గురికాకుండా దమ్ము చేసి చేపలు నివారిస్తాయని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో కూడా గంబుజియా చేపలను వదిలారు. దీనివల్ల దోమలు లార్వా ఉత్పత్తి చేయకుండా గంబుజియా చేపలు నివారిస్తాయని డెంగు ఫైలేరియా వ్యాధులు రాకుండా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మోహన్, సిహెచ్ఓ మోహన్ రెడ్డి, లింగాపురం పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, డిజిటల్ అసిస్టెంట్ రవి, హెల్త్ అసిస్టెంట్ వనజమ్మ సిహెచ్ శృతి ఆశా వర్కర్లు శివగంగా, అంకమ్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల టిడిపి పార్లమెంటు విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల టిడిపి జిల్లా పార్టీ కార్యాలయం నందు నంద్యాల పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులుగా మాజీ మంత్రి సోమిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి , గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర , ఆర్టీసీ కడప జోన్ ఛైర్మన్ పూల నాగరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల కమిటీ ఎంపిక క్రమంలో త్రిసభ్య కమిటీ ముందు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలు స్వేఛగా తమ అభిప్రాయాన్ని వెల్లడించారని , ఆశావహులు సైతం తమకు ఆసక్తి గల పార్టీ పదవులపై త్రిసభ్య సభ్య కమిటీ ముందు తెలియజేశారని , అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని పార్టీ అధిష్టానం తుది నిర?యం తీసుకుంటుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసినవారికి పార్టీ పదవుల్లో అధిష్టానం పెద్దపీట వేస్తుంది మంత్రి ఫరూక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి , ఎంపీ బైరెడ్డి శబరి , ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ , కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి , బుడ్డా రాజశేఖర్ రెడ్డి , గౌరు చరితా రెడ్డి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మరియు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు , డైరెక్టర్లు , పార్టీ రాష్ట్ర కార్యదర్శులు , పార్టీ ప్రతినిధులు హాజరవ్వడం జరిగింది.




# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు





**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**

**మండపాల వద్ద స్వచ్ఛతకు సహకరించాలి**

**ఉత్సవ కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** .. వచ్చే నెల 4న జరగనున్న గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. గతేడాది నిమజ్జనం రోజున చోటుచేసుకున్న లోపాలు పునరావృతం కాకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు.. లైటింగ్, క్రేన్లకు అదనపు డ్రైవర్లు, అందుబాటులో మెకానిక్‌లు, చెక్‌పోస్ట్ నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు మైక్ సిస్టమ్, మూడు షిఫ్టులుగా పారిశుద్ధ్య సిబ్బంది నియామకం వంటి అంశాలను కోరారు.కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ.. “ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిమజ్జనం జరగడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తాం. అందరి సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం” అని స్పష్టం చేశారు. అదేవిధంగా నగరంలోని గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినప్పుడు స్వఛతకు సహకరించాలని, వ్యర్థాలను ఒకచోట చేర్చి మున్సిపల్ సిబ్బందికి అందించేలా నిర్వాహకులు చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, ఏఈ వైష?వి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు మంజూర్ బాష, వాజిద్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వేణుగోపాల్, గోరంట్ల రమణ, రంగస్వామి, గిరిరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో పకడ్బందీగా యూరియా పంపిణీ





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 26:** జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాలతో పకడ్బందీగా యూరియా పంపిణీ జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటూ ఉన్నారు. నంద్యాల జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో యూరియా పంపిణీ సక్రమంగా జరగటం లేదని ఆరోపణలు రావడంతో జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్పందించి యూరియా పంపిణీ సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు మండల స్థాయిలో (క్వాలిటీ కంట్రోల్ టీం ) నాణ్యత కమిటీ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందంలో మండల తహసీల్దారు, మండల వ్యవసాయ అధికారి తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ కూడా ఈ బృందంలో ఉంటారు. ఏపీ మార్కెట్ ద్వారా రైతు భరోసా కేంద్రాలకు వచ్చిన ఎరువుల పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అన్న విషయాన్ని పర్యవేక్షిస్తారు. బండి ఆత్మకూరు మండలంలో మంగళవారం క్వాలిటీ టీం సభ్యులు తహసిల్దార్ పద్మావతమ్మ వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఎస్సై జగన్మోహన్ గ్రామాలలో పర్యటించి ఎరువుల పంపిణీ పర్యవేక్షించారు. ఎర్రగుంట్ల గ్రామానికి 12 టన్నులు బి కోడూరుకు 24 టన్నులు ఈర్నపాడుకు 12 టన్నులు నారాయణపురం గ్రామానికి 24 టన్నులు గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి 24 టన్నుల యూరియా వచ్చినట్లు వ్యవసాయాధికారి పవన్ కుమార్ తెలిపారు. ఎర్రగుంట్ల,బి కోడూరు ఈ ర్నపాడు, గ్రామాలలో పోలీసు రెవెన్యూ వ్యవసాయ శాఖకు చెందిన అధికారులు పర్యటించి పంపిణి ని పర్యవేక్షించారు. ఒక్కొక్క రైతుకు రెండు లేదా మూడు బస్తాల మాత్రమే అందేలా చర్యలు తీసుకుంటున్నారు. దీనివల్ల అందరూ రైతులకు యూరియా ఎరువులు అందే అవకాశం ఉంటుందని, తదుపరి స్టాక్ వచ్చిన తర్వాత మరల పంపిణీ చేసే వీలుంటుందని అధికారులు పేర్కొంటున్నారు. అనంతరం ఈ కమిటీ బృందం ఈర్నపాడు గ్రామంలోని మహాలక్ష్మి ఏజెన్సీస్, బండి ఆత్మకూరులోని ఓంకారేశ్వర ఫర్టిలైజర్స్ తో పాటు దుర్గాభవాని ఫర్టిలైజర్ షాపులను కూడా తనిఖీ చేశారు. గతంలో ఫర్టిలైజర్ షాపులకు వచ్చిన యూరియా సక్రమంగా సరియైన ధరకు అమ్మారా లేదా అన్న విషయాలను పరిశీలించారు. ఎమ్మార్పీ రేట్లు కంటే అధిక ధరలకు ఎరువుల అమ్మ రాదని, యూరియాతోపాటు ఇతర ప్రొడక్టులకు లింకులు పెట్టరాదని ఫర్టిలైజర్ యజమానులను హెచ్చరించారు. ఎరువులను అధిక ధరలకు విక్రయించినట్లు రైతుల నుండి ఫిర్యాదులు వస్తే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని క్వాలిటీ కంట్రోల్ ఈ హెచ్చరించింది.

# బండి ఆత్మకూరులో పందుల సంచారం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 26 :** బండి ఆత్మకూరులో పందుల యదేచ్ఛగా సంచరిస్తున్నాయి. దీంతో గ్రామంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పందులు ఏకంగా ఇళ్ల ప్రాంతాలకే వచ్చి సంచరిస్తూ ఉన్నాయి. దీనివల్ల మలేరియా డెంగ్యూ మెదడువాపు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పిల్లల తల్లిదండ్రులు హడలిపోతున్నారు. గ్రామంలోని సంత మార్కెట్లో ఇలాంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయి. రెండు రోజుల క్రితమే గ్రామపంచాయతీ కార్యదర్శి అక్బర్ ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా తయారు చేయించారు. ఈ విషయాన్ని గుర్తించకుండా పందుల యజమానులు ఆ ప్రాంతంలోనే పందులు సంచరించే విధంగా ప్రవర్తిస్తున్నారు . ఈ విషయంలో పంచాయతీ అధికారులు చర్య తీసుకొని పందులను నివారించాలని కోరుకుంటున్నారు



# హోలీ క్రాస్ గర్ల్స్ హై స్కూల్ గేటు పక్కన నిర్మించిన బస్ స్టాప్ షెల్టర్ ను వెంటనే తొలగించాలి.

## డి ఎస్ వై ఏ, ఆర్ ఎస్ ఏ, జి వి ఎస్ విద్యార్థి యువజన సంఘాల డిమాండ్.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక పొగాకు కంపెనీ వద్ద ఉన్న హోలీ క్రాస్ గర్ల్స్ హై స్కూల్ గేటు ఎదుట మున్సిపల్ అధికారులు అనధికారికంగా బస్ స్టాప్ షెల్టర్ ను నిర్మించడం జరిగిందని, విద్యార్థులతో కలుపుకొని పొగాకు కంపెనీ బస్ స్టాప్ షెల్టర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు, రాష్ట్ర కార్యదర్శి పూల వెంకట్ గిరిజన విద్యార్థి సమైక్య రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ముడవత్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ హోలీ క్రాస్ గర్ల్స్ హైస్కూల్ గేటు పక్కన నిర్మించిన బస్ స్టాప్ షెల్టర్ ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గేటు పక్కనే బస్టాప్ ఏర్పాటు చేయడం వల్ల బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు . కనీసం స్కూల్ ప్రిన్సిపల్ అనుమతి లేకుండా రాత్రికి రాత్రి బస్ షెల్టర్ నిర్మించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు . విద్యార్థినిలు అధిక సంఖ్యలో ఉండే స్కూలు గేటు పక్కన బస్ షెల్టర్ నిర్మించడం వల్ల ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని అన్నారు . మున్సిపల్ అధికారులు నిర్మించిన బస్ స్టాఫ్ షెల్టర్ ను తొలగించి వేరే చోటికి తరలించాలని, బస్ స్టాప్ షెల్టర్ తొలగించకపోతే విద్యార్థులతో కలుపుకుని మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ ఎదుట ఆందోళనలకు దిగుతామని వారు అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థినిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలకు “వినాయక చవితి” శుభాకాంక్షలు

సర్వ విఘ్నాలను తొలగించి.. సకల శుభాలను ప్రసాదించే ఆ మహా గణపతి... జిల్లా ప్రజలందరికీ పరిపూర?మైన ఆయుః రారోగ్యాలను, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని... ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు జిల్లాపై ఎల్లవేళలా ఉండాలని.. జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జేసి విషు? చరణ్ ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నెల 27న బుధవారం “వినాయక చవితి” పర్వదినం సందర్భంగా జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్, జేసిలు జిల్లా ప్రజలకు హృదయ పూర్వకంగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వినాయక చవితి పర్వదినం ప్రతి ఒక్కరికి అత్యంత ఇష్టమైన భక్తి పూర్వకమైన పండుగ. ఆ మహాగణాధిపతి ప్రతి ఒక్కరి విఘ్నాలను తొలగించి సంతోషాన్ని, ఆనందాన్ని అందించాలని.. జిల్లా ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంగా పండుగ జరుపుకోవాలన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతీ ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలన్నారు. పల్లెసీమలు పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కళకళలాడాలని ఆకాంక్షించారు.

# అంతర్రాష్ట్ర దారి దోపిడీ దొంగల ముఠా అరెస్టు.




**నంద్యాల,కర్నూలు,ప్రకాశం,సత్యసాయి అన్నమయ్య, గుంటూరు జిల్లా లలోని వివిద పోలీస్ స్టేషన్ ల పరిదిలలో జరిగిన దోపిడీలు, దొంగతనాలు చేసిన కేసులలో ముద్దాయిల అరెస్టు.**

**సుమారు 10,85,000/-రూపాయల విలువగల సొత్తు స్వాధీనం.**

**నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.**

పల్లె వెలుగు నంద్యాల. కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపీఎస్,నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు,నంద్యాల ఏ ఎస్ పి ఎం. జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ సూచనలతో పాణ్యం ఇన్స్పెక్టర్ వి. కిరణ్ కుమార్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ టి. నరేంద్ర కుమార్ రెడ్డి వారి సిబ్బంది మరియు నంద్యాల సి సి ఎస్ సిబ్బంది 26.08.2025 వ తేదీ న పాణ్యం మండలం పిన్నపురం కొండలలోని దుర్గం వాగులో ఉన్న వాటర్ ఫాల్స్ సమీపంలో గుడారం వేసుకొని దొంగిలించిన బంగారు, వెండి వస్తువులు, నగదు మరియు రెండు మోటార్ సైకిల్ లు మరియు 4 మారణాయుధాలు పెట్టుకొని ఉన్న క్రింద తెలిపిన ముద్దాయిలకోసం బృందాలుగా ఏర్పడి, పలు ప్రాంతాలు తిరిగి, వారి కదలికలపై నిఘా ఉంచి, చాకచక్యంగా పట్టుకోవడం జరిగినది. పై తెలిపిన ముద్దాయిలు 2016 వ సంవత్సరము నుండి ఇప్పటి వరకు నంద్యాల జిల్లా కర్నూలు జిల్లా, ప్రకాశం జిల్లా, సత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లా మరియు గుంటూరు జిల్లా లలోని వివిద పోలీస్ స్టేషన్ ల పరిదిలలో దొంగతనాలు దోపిడులకు పాల్పడుతు పోలీసులకు సుమారు 8 సంవత్సరములు నుండి పోలీసు లకు దొరకకుండా కొండలలో తప్పించుకొని తిరుగుతూ నేరాలు చేస్తున్నారు.

**అరెస్ట్ కాబడిన ముద్దాయిల వివరములు.**

1 .చెంచు దాసరి అంకన్న తండ్రి లేట్ నాగులేటి ఏ ఖాజా, 25 సంవత్సరాలు %తీ/తీ% నెమళ్లకుంట గ్రామం, బండి ఆత్మకూర్ మండలం.

2 .బాపట్ల సత్య హరిచంద్రుడు ఏ మేకల హరిచంద్రుడు ఏ హరిచంద్ర ఏ చంద్ర తండ్రి లేట్ బాపట్ల పుల్లయ్య, 37 సంవత్సరాలు %తీ/తీ% చెంచు కాలనీ, పాణ్యం గ్రామం మరియు మండలం.

3 .బాపట్ల చిన్న హుస్సేని ఏ పొట్టలోడు ఏ ఉచ్చబుద్ది తండ్రి లేట్ బాపట్ల పెద్ద హుస్సేన్, 45 సంవత్సరాలు %తీ/తీ% చెంచు కాలనీ, పాణ్యం గ్రామం %ఴ% మండలం.

4 .చెంచు దాసరి జమ్ములు ఏ జంబులు తండ్రి లేట్ దాసరి ఈరన్న, 40 సంవత్సరాలు %తీ/తీ% కరిమద్దెల గ్రామం, గడివేముల మండలం.

**ముద్దాయిల నేపథ్యం.** పైన తెలిపిన ముద్దాయిలు జల్సాలకు అలవాటు పడి పాణ్యం మరియు నంద్యాల చుట్టు పక్కల గ్రామములలో రాత్రి సమయములలో పరిధిలలో రోడ్డు పక్కన కాపలా కాస్తు దారి దోపిడీలు మరియు తాళాలు వేసిన ఇండ్లపై నిఘా పెట్టి ఇంటి దొంగతనాలకు పాల్పడుతు వచ్చిన సొమ్మును సమానముగా పంచుకొనేవారు.



**ముద్దాయిలపై ఉన్న కేసుల వివరాలు.**

1 చెంచు దాసరి అంకన్న

ఇతని పైన 34 కేసులలో ఉండి, ప్రస్తుతం అతనిని 17 కేసులలో అరెస్టు చేయడమైనది, 2 బాపట్ల సత్య హరిచంద్రుడు బాపట్ల సత్య హరిశ్చంద్రుడు ఏ మేకల హరిచంద్రుడు ఏ హరిచంద్ర ఏ చంద్ర:ఇతనిపై సుమారు 16 కేసులలో ఉండి, ప్రస్తుతం అతనిని 14 కేసులలో అరెస్టు చేయడమైనది. 3 .బాపట్ల చిన్న ఉసేని బాపట్ల చిన్న ఉసేని ఏ పొట్టలోడు ఏ ఉచ్చబుద్ది : ఇతనిపై 10 కేసులలో ఉండి, ప్రస్తుతం అతనిని 7 కేసులలో అరెస్టు చేయడమైనది, 4.చెంచు దాసరి జమ్ములు

చెంచు దాసరి జమ్ములుఏ జంబులు: ఇతనిపై 12 కేసులలో ఉండి, ప్రస్తుతం అతనిని 7 కేసులలో అరెస్టు చేయడమైనది. గుంటూరు జిల్లా యడ్లపాడు పోలీసు స్టేషన్ కేసు లలో మొత్తం 8 మంది పాల్గొనగా అందులో నలుగురికి జీవిత ఖైదు పడినది. ఈ కేసులోని దాసరి అంకన్న మరియు చెంచు దాసరి జమ్ములు కూడా ఉన్నారు. విచారణ సమయం లో కోర్ట్ కు హాజరు కాలేదు.

**స్వాధీన పరుచుకున్న సొత్తు వివరాలు:** ఈ రోజు పై నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 11 తులాలు బంగారు, సుమారు 21 తులాలు వెండి, %=౦%:10,100/- రూపాయలు నగదు, రెండు మోటర్ సైకిల్లను, 4 పిడిబాకులు మరియు 2 కత్తులు లను స్వాదినం చేసుకోవడమైనది. పై కేసులలో రికవరీ చేసిన చోరీ సొత్తు మొత్తం విలువ సుమారు 10 లక్షల 85 వేల రూపాయలు ఉంటుంది. ఈ దొంగతనము కేసుల రికవరిలో ప్రతిభ కనబరచిన సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు మరియు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి అల్ఫోన్స్ ఐపీఎస్ అభినందించడంతో పాటు నగదు రివార్డు అందజేయడం జరిగింది.

## మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్.




పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి సందర్భంగా స్థానిక సూరజ్ గ్రాండ్ హోటల్ దగ్గర నంద్యాల స్మార్ట్ సిటీ వారి ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్ హోటల్ నిర్వాహకులు గంగిశెట్టి దీపక్ కుమార్ సహకారంతో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై ఉచిత మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజలందరికి చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మట్టి వినాయకుని ప్రతిమల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలందరు చవితి పండుగను సంతోషం గా జరుపుకోవాలని, ప్రతి కుటుంబానికి గణపతి దేవుడి ఆశీస్సులు వుంటాయన్నారు. కుల మతాలకు అతీతంగా పండుగలు జరుకొనడం సంతోషం గా ఉందని పేర్కొన్నారు. ప్రతి యేటా చవితి పండుగకు వినాయకుడి మట్టి ప్రతిమలను పంపిణీ చేయడం అనవాయితీగా నిర్వహించడం జరుగుతోందని గుర్తు చేశారు. అనంతరం నంద్యాల స్మార్ట్ సిటీ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల స్మార్ట్ సిటీ సభ్యులు పాషా , బండి మరియు కౌన్సిలర్లు కందె శ్యాంసుందర్ లాల్ , నాగార్జున , మాజీ కౌన్సిలర్లు కొండారెడ్డి , కృపాకర్ , నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , కామిని మల్లికార్జున , జోసఫ్ , గాలి చంద్రశేఖర్ , ఇసుక చాంద్ , గుల్లి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రతిభ పురస్కార అవార్డులకు ఎంపికైన నంద్యాల బాల అకాడమీ ఉపాధ్యాయులు





పల్లె వెలుగు నంద్యాల రూరల్. గుంటూరు సదరన్ ప్రైవేట్ లెక్చరర్, టీచర్ ఆర్గనైజేషన్, కేవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్ కి డా.సర్వేపల్లి రాధాకృష్ణ?న్ జయంతి (టీచర్స్ డే) సందర్భముగా డా.సర్వేపల్లి రాధాకృష్ణ?న్ జాతీయ ప్రతిభ పురస్కారాలు ప్రకటించనున్నారు. ఈ జాతీయ అవార్డుకు నంద్యాల స్థానిక బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు వి.లక్ష్మీనారాయణ మరియు తెలుగు ఉపాధ్యాయులు యం.సురేష్ బాబు లకు ఈ అవార్డులు అందించనున్నారు. ఈ వేడుక ఈ నెల 31 వ తేదీన గుంటూరు లోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జాతీయ ప్రతిభ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ శ్రీ యం.జీ.వి. రవీంద్రనాద్ మరియు ప్రిన్సిపాల్ మాధవి లత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు.

## కృత్రిమ కొరత సృష్టిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు.

## తహశీల్దార్ రమాదేవి.



మహానంది, పల్లె వెలుగు రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే యూరియా అమ్మాలని, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ రమాదేవి హెచ్చరించారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని గఫారియా, దీప్తి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి, ఎస్సై రామ్మోహన్ రెడ్డిలతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం రసాయనిక, ఎరువులు, పురుగు మందులు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులు, గోడౌన్లు, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ గోడౌన్ లో ఉన్న స్టాకు కు, స్టాక్ రిజిస్టర్ లో ఉన్న స్టాకు కు సమానంగా ఉండాలన్నారు. ఎవరైనా యూరియా, ఇతర ఎరువులను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే ఈసీ యాక్ట్ 1955 ప్రకారం 6%ఏ% కేసులు నమోదు చేస్తామన్నారు. అనుమతులు లేని ఎరువులు మరియు పురుగుల మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. గోడౌన్లలో నిలువలు ఉంచుకొని రైతులకు ఇవ్వకుండా కృత్రిమ కొరత సృష్టిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో జేజి బాబు, బసాపురం వీఆర్వో వెంకట లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## కొండంపల్లె గ్రామంలో సేంద్రీయ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన..



ఆళ్లగడ్డ, ఆగస్టు 26 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలం బాచేపల్లి మజీరా కొండంపల్లె గ్రామంలో మంగళవారం సేంద్రీయ ఎరువుల వాడకం గురించి రైతు సదస్సును కంపెనీ అధికారులు నిర్వహించారు. వినూత్న మార్కెట్ డెవలప్మెంట్ ఆఫీసర్ చిన్న ఓబయ్య ఆధ్వర్యంలో రైతుల పొలాల వద్దకు వెళ్లి రసాయనిక ఎరువుల వాడకంపై కలిగే అనర్థాలను గురించి వివరించారు. పంటల సాగులో రసాయనిక ఎరువులను మోతాదుకు మించి వాడటం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనిక ఎరువుల వలన క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందని వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్. పి మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ చిన్న ఓబయ్య పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం రైతులకు సేంద్రియ ఎరువులనే వినియోగించాలని రైతులకు సూచనలు చేస్తున్నాయన్నారు. అన్ని రకాల పంటలలో అత్యధిక దిగుబడుల కోసం తమ కంపెనీ ద్వారా అన్ని రకాల ఉత్పత్తులను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు చిన్న ఓబయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, ఏ ఎస్ ఎం పట్నం మోహన్ కుమార్, అభివృద్ధి అధికారి చిన్న ఓబయ్య, సిబ్బంది, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## వరి ,మొక్కజొన్న పంటల్లో సస్యరక్షణ పై శిక్షణా కార్యక్రమం...

రుద్రవరం.పల్లె వెలుగు: వరి మొక్కజొన్న పంటల్లో సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి చెన్నయ్య తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంగళవారం మండలంలోని మండలూరు గ్రామంలో ఆర్కే వీ వై పథకం కింద రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటేశ్వర రెడ్డి, వ్యవసాయ అధికారి సుమతి, విస్తరణ అధికారి రాజు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ వనరుల వ్యవసాయ అధికారిచెన్నయ్య మాట్లాడుతూ రైతులకు మినుము పంట గురించి, మొక్కజొన్నలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వరి పంటలో కలుపు యాజమాన్యం గురించి వివరించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ పంటలలో డ్రోన్ ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఫహీమా, రైతు సేవా సహాయకులు రమాదేవి , రైతులు పాల్గొన్నారు



## భవనాశి సుబ్రహ్మణ్యం వారి సౌజన్యంతో 100 విగ్రహాల పంపిణీ.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుల పూజలు ప్రోత్సహించండి.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని మంగళవారం భవనాశి సుబ్రహ్మణ్యం వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో వంద మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. నంద్యాల స్టేట్ బ్యాంక్ కాలనీ లోని త్యాగరాజ నగర్ వద్ద జరిగిన కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షులు బచ్చు బాలకృష్ణ? ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా భవనాశి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రజలందరికి చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మట్టి వినాయకుని ప్రతిమల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, ప్రజలందరు చవితి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ప్రతి కుటుంబానికి గణపతి దేవుడి ఆశీస్సులు వుంటాయన్నారు. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వంటి వాటి స్థానంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని, అందుకు ప్రతి ఇంట్లో మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విగ్రహాల దాత భవనాశి సుబ్రహ్మణ్యం వారి కుటుంబ సభ్యులు మరియు బచ్చు బాలకృష్ణ? రోటరీ క్లబ్ అధ్యక్షులు, టీ.వై శివయ్య వైసిపి నాయకులు, రమేష్ బాబు, చంద్రశేఖర్, శీనయ్య, సత్యంర్తి జగన్నన్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా ప్రజలకు ఎంపీ బస్తిపాటి నాగరాజు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు...జిల్లా వాసులు విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు, ఆటంకాలు తొలగి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అభివృద్ధి పథంలో సాగాలని కోరుకొంటున్నానన్నారు...పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని సూచించిన ఆయన, మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు...

## జిల్లా ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా ప్రజలకు ఎంపీ బస్తిపాటి నాగరాజు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు...జిల్లా వాసులు విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు, ఆటంకాలు తొలగి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అభివృద్ధి పథంలో సాగాలని కోరుకొంటున్నానన్నారు...పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని సూచించిన ఆయన, మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు...



## చిన్నారుల్లో భక్తి భావం పెంపొందించాలి.

### బియ్యంతో వినాయక ప్రతిమను తయారు చేసి, పూజలు



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామం ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రం-2లో ముందస్తుగా వినాయక చవితి పండుగ వేడుకను పురస్కరించుకొని అంగన్వాడీ టీచర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం బియ్యంతో వినాయక ప్రతిమను తయారు చేసి, పూజలు చేశారు. పండుగల విశిష్టతను ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుంచి తెలుసుకోవాలనే ఉద్దేశంతో అంగన్వాడీ కేంద్రంలో ప్రతి పండుగను నిర్వహిస్తున్నామని తెలిపారు.మట్టి వినా యకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు.

# పత్తి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి. శాస్త్రవేత్తల బృందం

సి బెళగల్ పల్లెవెలుగు ఆగస్టు 26 సి బెళగల్ మండలంలోని మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ అధ్యక్షతన పోలకల్ గ్రామ రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి నంద్యాల ప్రాంతీయ పరిశోధన స్థాన శాస్త్రవేత్తల బృందం.( పిఎఆర్ఎస్) శాస్త్రవేత్త , విష?వర్ధన్ (బ్రీడర్), బాలాజీ నాయక్ మరియు శాస్త్రవేత్త చైతన్య (ప్లాంట్ పాథాలజీ) పోలకల్ గ్రామ పరిధిలోని పత్తి పంటలో రైతులకు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ముందుగా పత్తి పంటలో ఎరువుల యాజమాన్యం పద్ధతుల గురించి 30 రోజుల కాలవ్యవధిలో ఒకసారి 60 రోజుల్లో కాలవ్యవధిలో రెండవసారి అదేవిధంగా యూరియా భాస్వరం దుక్కిలో ఒకేసారి వేసుకోవాలని తెలిపారు చివరి దుక్కిలో పొటాష్ ఎరువులు అందించాలి అని తెలిపారు. 5 గ్రాముల ఒక లీటర్ నీటికి పైపాటి ఎరువులు 19-19-19 మరియు 13-0-45 పంట అవసరాన్ని బట్టి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పత్తి పంటలు రసం పీల్చే పురుగులు, గులాబీ రంగు పురుగు నివారణకు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. పసుపు, నీలం, తెలుపు జిగురు అట్టలను ఎకరంనకు 15 నుంచి 20 చొప్పున పెట్టుకున్నట్లయితే రసం పీల్చు పురుగుల ఉధృతిని తగ్గించవచ్చని తెలియజేశారు. అదే విధంగా గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరమునకు 10 నుంచి 15 లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకొని గులాబీ రంగు పురుగు ఉధృతిని గమనించి తద్వారా పురుగు మందులను రసం పీల్చే పురుగు నివారణకు 5( ఎంఎ)వేప నూనె ను లీటర్ నీటికి మరియు ఇమిడా క్లోరోప్రిడ్ 0.5 ఎంఎల్ ,లీటర్ నీటికి లేదా అసిటామ ప్రైడ్ 2 గ్రాములు లీటర్ నీటికి మార్చి మార్చి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పత్తిలో కాయకుళ్లు తెగులు ఆశించినట్లయితే మొదటగా పత్తి పొలంలో నీరు నిలువ ఉండకుండా బయటికి పంపించాలి అదేవిధంగా తెగులు సోకిన చెట్ల వేర్ల దగ్గర ఒక లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి పిచికారి చేసుకోవాలి, అదేవిధంగా కాయ కుళ్ళు తెగులు నివారణకు ఒక లీటర్ నీటికి 100 ఎంఎల్ స్ట్రేప్టోసైక్లిన్3 గ్రాముల కాప్స్ కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి పిచికారి చేసుకోవడం వల్ల కాయగూళ్ళు తెగులు నివారించుకోవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. అదే విధంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు తెలియజేసిన యాజమాన్య పద్ధతులు మరియు సమగ్ర సస్యరక్షణ చర్యలను రైతులు తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈఓ హిమబిందు విఏఏలు శశికాంత్, లలిత, రైతులు రాఘవరెడ్డి, సత్యారెడ్డి, తిక్కన్న, రామచంద్రుడు పాల్గొన్నారు



# వ్యాధుల నివారణకు చర్యలు.... డాక్టర్ శ్రావణి.

రుద్రవరం. పల్లె వెలుగు : ముందస్తుగా వ్యాధులు రాకుండా నివారించేందుకు చర్యలు చేపట్టినట్లు రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావణి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ వెక్టార్ బార్న్ డిసీసెస్ కంట్రోల్ లో భాగంగా రుద్రవరం గ్రామంలోని మేద వారి బావి లోని నీటిలో గంబుషియా చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు. వీటిని వదలడం వలన బావి నీటిలో ఉన్నటువంటి లార్వాలను ఇవి తిని దోమల ద్వారా వచ్చే వ్యాధులు అనగా మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యడెంగ్యూ మెదడు వాపు వంటి వ్యాధులు రాకుండా అరికడతాయని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఇఓ రవీంద్రనాథ్ హెల్త్ అసిస్టెంట్ నాగరాజు, సిహెచ్ఓలు హరిప్రియ, హేమవతి , హెల్త్ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# వినాయక చవితిని మూడు రోజులు జరుపుకోవాలని ఎస్.ఐ చిరంజీవి




గూడూరు పల్లె వెలుగు ఆగస్టు 26 జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గూడూరు పట్టణంలో వినాయక చవితి పండుగను మూడు రోజులపాటు జరుపుకోవాలని మంగళవారం ఎస్సై చిరంజీవి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణంలో గతంలో వినాయక చవితి పండుగను నిర్వాహకులు మూడు రోజులపాటు జరుపుకునే వారన్నారు. ఈ ఏడాది వినాయక పండుగ సంబరాలను ఐదు రోజులపాటు జరుపుకుంటామని నిర్వాకులు తన దృష్టికి తీసుకొని వచ్చారన్నారు. అయితే ఆదోనిలో వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమాన్ని ఐదు రోజులకు జరుపుతున్నందున పోలీసు బందోబస్తును జిల్లా ఎస్పీ గారు ఎక్కువగా పంపుతున్నందున గూడూరులో జరిగే వినాయక నిమజ్జనానికి భద్రత సిబ్బందిని ఏర్పాటు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతుందని కావున వినాయక కమిటీ నిర్వాహకులు , పోలీసు సిబ్బందికి సహకరించి మూడు రోజులపాటు వినాయక ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన పోలీసు సిబ్బందిని జిల్లా అధికారులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున వినాయక మండపాల కమిటీ నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించి మూడు రోజులపాటు ఉత్సవాలను జరుపుకునే విధంగా దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

# కొలవలి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.



ముద్దనూరు ఆగస్టు 26 పల్లె వెలుగు ముద్దనూరు మండలంలోని కొలవలి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణా?రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సాగు చేసిన పంట సాగు వివరాల గురించి తెలుసుకున్నారు.తదుపరి పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి అన్నారు.రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం పైన రైతులు మక్కువ చూపాలి అన్నారు.ప్రతి రైతు తప్పకుండా విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా నగదు బిల్లు తీసుకోవాలి అన్నారు.అలాగే కంది పంట సాగు చేసిన రైతులు మొలకెత్తిన తర్వాత 20 రోజులకు వేపనూనె 5 ఎమ్.ఎల్ ఒక లీటరు నీటితో కలిపి పిచికారీ చేస్తే పంటకు చీడ పీడలు ఆశించకుండా కాపాడుకోవచ్చును అన్నారు.రైతులకు పాడి పంటల పుస్తకాలను అందించినట్లు తెలిపారు.తదుపరి గ్రామంలో సాగు చేసిన ఉల్లి పంటను పరిశీలించి రైతులకు తగు సలహాలు సూచనలు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకుడు బి.తొలిశయ్య, వెంకట స్వామి మరియు గ్రామ రైతులు,ఉద్యాన సహాయకులు లక్ష్మీ సింధూర,ఆత్మ ఏటీఎం తరుణ్ కుమార్ రెడ్డి, సచివాలయ సిబ్బంది నాగేంద్ర,ధరణి పాల్గొన్నారు.

# పైసా వసూల్. టీఎన్సి నాగేంద్ర

## టిఎన్సీ నాగేంద్ర, సీవో లావణ్య చెప్పేనే డబ్బులు వసూలు చేశా.. యానిమేటర్ హైమావతి

కమలాపురం ఆగస్టు 26 పల్లె వెలుగు డ్వాక్రా మహిళా సంఘాల నుంచి టీఎన్సీ నాగేంద్ర మరియు సీవో లావణ్య చెప్పేనే మహిళల నుంచి డబ్బులు వసూలు చేశానని యానిమేటర్ హైమావతి అన్నారు.తాను ఎక్కడా అవినీతికి పాల్పడలేదని పై అధికారులు డబ్బు అడిగితేనే తాను వాయిస్ మెసేజ్ చేశానన్నారు. గ్రూపు సభ్యులు డబ్బులు ఇవ్వకపోయినా ఆడిట్ అధికారులకు తన స్వంత డబ్బు రూ.28వేలు ఫోన్ పే చేశానన్నారు. నాపైన అసత్య ఆరోపణలు చేయడం బాధాకరంగా ఉందని వారు ఇలా చేయడంతో నిజానిజాలు చెప్పాల్సి వచ్చిందని తనతోపాటి చాలామంది యానిమేటర్లు చెప్పుకోలేక నలిగిపోతున్నారన్నారు. ఇప్పుడు ఈ నిజాలు చెప్పినందుకు తనను టీఎన్సీ నాగేంద్ర, సీవో లావణ్య ఏమంటారోనని భయంగా ఉందన్నారు. ఐదు సంవత్సరాల క్రితం సొమ్ము అడిగితే గతం గతః అనడం సీవో లావణ్య తప్పు అన్నారు. గ్రామీణ బ్యాంకు నుంచి డీసీసీ బ్యాంకులోకి బలవంతంగా ఖాతాలు మళ్ళించడం వెనుక సీవో లావణ్య ఆంతర్యం తనకు తెలియదని బ్యాంకు అధికారులతో కూడా తమను మాట్లాడనీయకుండా లావణ్య మాత్రమే మాట్లాడుతుందని హైమావతి అన్నారు.




# మట్టి వినాయకులనే పూజిద్దాం.

## తహశీల్దార్ రమాదేవి.



మహానంది, పల్లె వెలుగు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం మట్టి వినాయకులను పూజిద్దామని మహానంది తహశీల్దార్ రమాదేవి పేర్కొన్నారు. మంగళవారం మహానంది గ్రామంలో ఆటవిశాఖ డిఆర్ఓ హైమావతి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాలను తహశీల్దార్ చేతులమీదుగా పంపిణీ చేశారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహానందిలోని పార్వతిపురం, ఈశ్వర్ నగర్ కాలనీలోని ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ.. ప్రకృతి హితమే పండగల పరమార్థమన్నారు. ఆయా సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు పాటుపడటంతో పాటు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను మరచిపోవద్దన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో పర్యావరణహిత గణపతులకు ప్రాధాన్యమిచ్చి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలని సూచించారు. ఈనెల 27వ తేదీన జరిగే వినాయక చవితి పండుగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు కాకర్ల శివ, భూమా సుబ్బరామయ్య , రామచంద్రుడు, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే కానిస్టేబుల్ రేష్మతో ప్రాణహాని ఉంది: షైక్ జుబేర్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు: రైల్వే కానిస్టేబుల్ రేష్మ వల్ల తనకు ప్రాణహాని ఉందని కర్నూలుకు చెందిన షైక్ జుబేర్ ఆరోపించారు. మంగళవారం కర్నూలు కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, తనపై రైల్వే కానిస్టేబుల్ రేష్మ, ఆమె ప్రియుడు లోకేష్ కలిసి దాడి చేశారని పేర్కొన్నారు.జుబేర్ తెలిపిన వివరాల ప్రకారం... కర్నూలు మెడికల్ కళాశాల ఎదురుగా పాన్ షాపు నడుపుకుంటూ జీవిస్తున్నానని, తన పాన్ షాపు దగ్గరకే వచ్చి రేష్మ, లోకేష్ తనపై దాడి చేశారని చెప్పారు. లోకేష్‌కు ఎనిమిది లక్షల రూపాయలు లోన్ ఇప్పించిన విషయం తనకు తెలియదని, ఈ విషయంలో రేష్మ తన భర్తకు తప్పుడు మాటలు చెప్పి తనపై అబాండాలు వేశారని జుబేర్ ఆరోపించారు. దాడిలో తన చెవి నుంచి రక్తం కారిందని, చంపేస్తామంటూ బెదిరించారని ఆయన తెలిపారు. వారి నుంచి తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీని వేడుకున్నారు. రైల్వే కానిస్టేబుల్ రేష్మపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కి ప్రత్యేక కృషి చేస్తున్నా...మంత్రి టి.జి. భరత్



## 6.74 కోట్ల రూపాయల విలువైన (128 స్లైస్) సిటీ స్కాన్ ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి వర్యులు టి.జి.భరత్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అన్ని కార్పొరేట్ సౌకర్యాలు కల్పించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి. భరత్ పేర్కొన్నారు. మంగళవారం సాయంకాలం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో 6.74 కోట్ల రూపాయల విలువగల 128 స్లైస్ డబుల్ సిటీ స్కానింగ్ మిషన్ ను పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ... మొదటినుంచి నా ధ్యేయం నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి అని తెలుపుతూ ఉంటాను. అందులో భాగంగా కర్నూలు సర్వజన ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయికి తీసుకుని వెళ్లే దానికి అన్ని విధాల కృషి చేస్తున్నానని తెలియజేశారు. ఇప్పుడు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా 6.74 కోట్ల రూపాయల విలువైన 128 స్లైస్ డబల్ సి టి స్కాన్ ను ఏర్పాటు చేయించడం జరిగిందని,ఇటువంటి సేవలు కేవలం హైదరాబాదు, బొంబాయి వంటి మహా నగరాలలోనే అందుబాటులో ఉందని తెలిపారు. లక్షల సంఖ్యలో వైద్యం కోసం వచ్చే ఆసుపత్రులను నడపడం అంత సులభం కాదని ఇక్కడ ఉన్న డాక్టర్లు, సిబ్బంది బాగా కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సౌకర్యాలు కల్పించడంలోనూ, భవనాలు నిర్మించడంలోనూ, క్రొత్త పరికరాలు తీసుకుని రావడంలోనూ నేను ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటానని మంత్రి తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధిపై అధికారులతో ఎల్లప్పుడూ చర్చలు సాగిస్తూ ఉంటానని తెలియజేశారు. రాష్ట్రమంతటా ప్రభుత్వ ఆసుపత్రులకు ఆక్సిజన్ సరఫరా 38 రూపాయలు క్యూబిక్ మీటర్ చొప్పున సరఫరా చేస్తున్నారని అదే విధంగా కర్నూలు జనరల్ ఆసుపత్రికి కూడా సరఫరా చేస్తున్నారని ఈ విషయంపై నేను ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. నా సొంత ఆసుపత్రికి కేవలం 12 రూపాయలు చొప్పున ఆక్సిజన్ సరఫరా జరుగుతున్నదని తెలిపారు. కావున వెంటనే కాంట్రాక్ట్ రద్దు చేయటము లేదా సరఫరా ధరను తగ్గించడం జరిగే లాగా ప్రభుత్వ ధనము పొదుపు చేసేలాగా కృషి చేస్తున్నామని తెలిపారు. కోట్ల రూపాయల ధనము అధికంగా చెల్లించడం మంచిది కాదని తెలిపారు. ప్రజల కొరకు ఇంత మంచి ఉపకరణాన్ని అందించిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ... ఈ సిటీ స్కానింగ్ వలన మన రాష్ట్రంలోని ఏడు జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇతర సీటీ స్కానింగ్ లలో రోగి దాదాపు అరగంట సమయం వెచ్చించే అవసరం ఉంటుందని కానీ దీని ద్వారా కేవలం ఐదు నిమిషాల్లో మంచి క్వాలిటీతో పరీక్ష పూర్తవుతుందని తెలియజేశారు. దక్షిణ భారతదేశంలోనే మొదటగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఈ స్కానింగ్ ను అందించిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డీజీఎం శ్రీనివాసమూర్తి,పి. ఆర్.ఓ శ్రీకాంత్ ఈ స్కానింగ్ మిషన్ యొక్క విశిష్టతలను తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డీజీఎం శ్రీనివాస్ మూర్తి, పి.ఆర్.ఓ శ్రీకాంత్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# మట్టిగణపతిని పూజించండి, పర్యావరణాన్ని పరిరక్షించండి



ప్రొద్దుటూరు ఆగష్టు26 పల్లె వెలుగు వినాయచవితి పర్వదినం సందర్భంగా స్టార్ ఫౌండేషన్ స్వఛ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, స్లాక్ సిటీ కేఫ్ వారి సహకారంతో 200మట్టి విగ్రహాలను పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములవ్వాలని, కులమతాలకు అతీతంగా ముస్లిం యువకులు చేస్తున్న ఈకార్యక్రమం అందరికి ఆదర్శమని వారిని అభినందించిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సిరాజుద్దీన్, చలపతి, కలిమ్, సమీర్, ధీరేంద్ర,నాగరాజు వార్డు నాయకులు ప్రతాపరెడ్డి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు

# ప్రజా సేవలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి



**సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలి**

**ఫైళ్లను ఆలస్యం చేయకుండా క్లియర్ చేయాలి**

**నూతన కార్యాలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సేవలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పనిచేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ నగరపాలక కార్యాలయంలోని పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విభాగం సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే వారిలో అసంత ృప్తి పెరుగుతుందన్నారు. కాబట్టి ఏ ఫైలు కూడా వాయిదా వేయకుండా, వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను సీరియస్‌గా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఫైళ్ల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి సమయపాలన తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. అనంతరం కమిషనర్ నిర్మాణంలో ఉన్న నూతన మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించారు. పనుల పురోగతి గురించి అధికారులను ఆరా తీశారు. ఈ కొత్త కార్యాలయం పూర్తయితే ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం లభిస్తుందని, కాబట్టి పనులు నాణ్యతతో కూడినవిగా, వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం



లేకుండా ప్రతి దశలో పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. అలాగే అక్కడ వెంటనే స్వఛతే పనులను చేపట్టాలని, మున్సిపల్ కార్యాలయ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మన పోరుమామిళ్ల రోడ్లు బాగుపడేది ఎప్పుడో..

### రోడ్డు విస్తరణలో గందరగోళం..



**పోరుమామిళ్ల, ఆగస్ట్ 26 పల్లె వెలుగు** పోరుమామిళ్ల రోడ్డు విస్తరాల గురించి ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆఫీసు నందు చీఫ్ గంగన్న గారు సెక్రటరీ ఫణి రావు ఆఫీస్ సెక్రటరీ సాగర్ రోడ్డు విస్తరోపణల గురించి మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వము ఈ రోడ్డు విస్తరణ కొరకు 90 అడుగులు మెజర్మెంట్ ఇచ్చినట్టు దాన్ని ప్రజల విన్నపం మేరకు 80 అడుగులకు తగ్గించినట్టు కానీ ఈ కూటమి ప్రభుత్వం లో నిర్మించే రోడ్ల గురించి సరైన పద్ధతి లేకుండా ఒక్కొక్క చోట ఒక్కొక్క రకంగా కొలతలు తీస్తూ ప్రజలను గందరగోళానికి మనోవేదానికి గురి చేస్తున్నారు. ప్రజలు మాకు ఫిర్యాదు చేయడమైనది ఈ విషయంలో ఆర్ అండ్ బి ఏ ఈ గారిని డిఈ గారిని పిలిపించి కొలతలు ఏపించగా ఒకచోట ఒక్కొక్క కొలతలు ఉన్నట్లు వారే నిర్ధారించారు. ప్రభుత్వము నిర?యించిన కొలతలు గురించి ప్రశ్నించగా ఎలాంటి సరైన సమాధానము చెప్పలేదు. ఈ విషయంలో మండల తహసిల్దారు గారు విలేకరులకు ఇచ్చిన వివరణ ప్రకారం గా ప్రభుత్వ స్థలము ఎంత ఉంటే అంతవరకే కాలవ తీస్తున్నారని మిగతా ప్రవేటు ఆస్తులు జోలికి మేము వెళ్ళదలచుకోలేదు. ఒకవేళ ప్రైవేట్ ఆస్తులు కొలతలు వేస్తే వారికి నష్టపరిహారం ఇచ్చేందుకు ల్యాండ్ యాక్టివేషన్ డిపార్ట్మెంట్ వారు ఇందులో కలగజేసుకోలేదు అందువలన ప్రజల ఇబ్బందులు అర్థం చేసుకొని కలెక్టర్ గారు ఆర్ అండ్ బి ఎస్ సి గారు వెంటనే తగిన పరిష్కారం చూపాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ డిమాండు చేస్తున్నాము.. తాత్కాలికంగా పనులు ఆపివేసి సరైన కొలతలు తీసి వ్యాపారస్తులకు ప్రజలకు బాటసారిలకు ఫుట్పాత్ నిర్మించి కాలువను కూడా సరైన పద్ధతిలో నిర్మించగలరని కోరుతున్నాము




## మండల అధ్యక్షులుగా పల్లెపాడు రామిరెడ్డి..



**కోసిగి, ఆగస్టు – 26 (పల్లెవెలుగు):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్ బాబు, మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జి వర్యులు ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కోసిగి మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు రాఘవేంద్ర రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కోసిగి మండలం అభివ ృద్ధి పథకంలో నడిపిస్తానని తెలియజేస్తున్నాము. నాకు ఈ అవకాశం కల్పించిన స్వర్గీయ రామిరెడ్డి కి ఆయన తనయులు రాఘవేంద్ర రెడ్డి, రఘునాథ రెడ్డి, మంచాల సింగిల్ విండో చైర్మన్ రామక ృష? రెడ్డి, యువ నాయకులు రాకేష్ రెడ్డి, రాజా రెడ్డి, నాకు సహకరించిన కోసిగి మండల టిడిపి నాయకులకు, కార్యకర్తలకు కోసిగి మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని పల్లెపాడు రామిరెడ్డి అన్నారు.

## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీ..



**కోసిగి, ఆగస్టు – 26 (పల్లెవెలుగు):** మండల కేంద్రంలో పలు ఎరువుల దుకాణాలలో రికార్డులను మరియు ఎరువుల గోడన్ ను మండల వ్యవసాయ అధికారి ఏం వరప్రసాద్, ఎక్సైజ్ ఎస్సై కార్తీక్ సాగర్ ఏఎస్ఐ తిరుపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఏం. వరప్రసాద్ తెలిపారు. మంగళవారం తనిఖీలో భాగంగా కోసిగి మండల పరిధిలోని శ్రీ మంజునాథ ట్రేడర్స్, గిరిజా ట్రేడర్స్ , శ్రీ వాసవి ఫర్టిలైజర్స్ , హనుమాన్ ఫర్టిలైజర్స్, ఓం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫర్టిలైజర్స్ , శ్రీ లక్ష్మీనరసింహస్వామి ట్రేడర్స్ వారు నిర్వహించే దుకాణాలు మరియు గోదాములను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా గోదాములలో యూరియా నిల్వ ఉంచి రైతులకు అందుబాటులోకి తీసుకురాకుండా ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని అలాగే ఎవరైనా ఎమ్మార్పీ కి మించి యూరియా అమ్మినట్లయితే వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో భాగంగా ఎరువుల దుకాణాలు వారు నిర్వహించే రిజిస్టర్లు మరియు బిల్లు బుక్కులు తనిఖీ చేశారు. ఎరువుల దుకాణానికి వచ్చినటువంటి రైతులకు సాగు విస్తీరా?న్ని బట్టి ఒక రైతుకు రెండు నుంచి మూడు సంచులు మించకుండా యూరియా అందించాలని, ఎరువులు కొన్న రైతులు పక్క రాష్ట్రాలకు తరలించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు . ఎరువులు కొన్న రైతులకు తప్పకుండా రసీదు అందించాలని అలాగే డి బి టి మిషన్ నందు ఎరువుల కొనుగోలు నమోదు చేయాలని తెలిపారు. రైతులు కూడా యూరియా వినియోగం నందు అవగాహన పెంపొందించుకోవాలని అవసరానికి మించిన ఎరువులు వాడటం వలన నేల నిస్సారం అవ్వడమే కాకుండా పెట్టుబడి ఖర్చు కూడా పెరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి ఎం వరప్రసాద్ తోపాటు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కార్తీక్ సాగర్ మరియు ఏఎస్ఐ తిరుపాల్ నాయక్ పాల్గొన్నారు.

## వాడవాడల కొలువు తీర్చిన గణనాథులు.



**రుద్రవరం. పల్లె వెలుగు:** మండల కేంద్రం రుద్రవరం తో పాటు పలు గ్రామాలలో మంగళవారం వినాయకుని విగ్రహాలను వాడవాడలా కొలువు తీర్చారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ప్రతి గ్రామములో ఆయా కాలనీలలో వినాయక విగ్రహాలను మండపాలలో కొలువు తీర్చి విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. విగ్రహాలను పట్టణాల నుంచి ట్రాక్టర్లు ఆటోల ద్వారా గ్రామాలకు చేర్చి అక్కడి నుంచి మండపాల వరకు తప్పెట్లు మేళతాళా ల తో యువకులు సంబరాలు చేసుకుంటూ మండపాలలో కొలువు తీర్చారు.

## ఘనంగా మదర్ థెరిస్సా జయంతి



**నంద్యాల . ఆగస్ట్ 26 . (పల్లె వెలుగు ):** మదర్ థెరిస్సా జయంతి సందరరేగా ఘనముగా పూల మాలతో భాను స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు లయన్ దనాల రవికాంత్ బాబు సత్కరించారు.ఆగస్టు 26 మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆమెను ఘనంగా పూల మాల తో కీర్తించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె జ్ఞాపకర్థం గా దిక్కులేని అబాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవరగుట్టు మాబు బాష, సత్తిబాబు ధన్యవాదము లు తెలిపారు.భాను సంస్థ అధ్యక్షులు దనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం 160సేవ కార్యక్రమం చేయడం చాల సంతోషం గా ఉంది, దాతలు మానవత్వం తో ముందుకు వచ్చి వారి వంతు సహాయ సహాకారాలు అందిస్తే మరిన్ని సేవ కార్యక్రమాలు పేదలకు చేయడానికి భాను స్వచ్ఛంద సంస్థ ముందు ఉంటుంది అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో సభ్యులు దనాల అఖిల్ హేమంత్, దేవి యస్వంత్ మణి దీప్, దనాల సుమ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చతుర్థి శుభాకాంక్షలు.

### టిడిపి మాజీ ఇంచార్జ్

### టిడిపి రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ.



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 26** శాంతి, సౌభ్రాత ృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్క ృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజలంతా ఐకమత్యం, ఆనందంతో గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మన రాష్ట్రం అభివ ృద్ధి దిశగా పయనిస్తూ,ప్రతి రైతు, ప్రతి కూలీ, ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా ప్రభుత్వం క ృషి చేస్తోందని అన్నారు.సమాజంలో ఐక్యత సౌభ్రాత్రుత్వం,సమగ్ర అభివ ృద్ధి నెలకొనేలా ఈ పండుగ తోడ్పడాలని అన్నారు.ఈ వినాయక చవితి అందరి జీవితాల్లో ఆరోగ్యం,సంపదను నింపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.మన సంస్క ృతి, సంప్రదాయాలు,ఆధ్యాత్మికతలకు ఈ పండుగ ప్రతీక,ప్రతి ఇంటినుంచీ మొదలుకొని ప్రతి వీధి వరకు ఈ పండుగ ఆనందోత్సాహాలను పంచుతుందని అన్నారు. విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం, విజయానికి దారికొల్పే దేవుడని ప్రజలందరూ గణపతి ఆశీస్సులతో ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు క ృష?మ్మ తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం గణపతి నిమజ్జనాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలని, భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించటం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అలాగే ప్రజలు సంతోషం, శాంతి, అభివ ృద్ధి, ఐశ్వర్యాలతో నిండిన కొత్త ఆరంభాలు సాధించాలని, విఘ్నేశ్వరుడు అందరికీ శక్తి, ధైర్యం ప్రసాదించాలని గుడిసె అది క ృష?మ్మ ఆకాంక్షించారు.

## పెంచినట్లే పెంచి నోటీసులతో తొలగించి

## పింఛన్ల తొలగింపునకు శ్రీకారం అనర్హత పేరిట

### 25 నుంచి 30 శాతం పింఛన్ల కోత ఉమ్మడి జిల్లాలో 10వేలకుపైగా

### పింఛన్లు తొలగింపు నిరసనలకు చేస్తున్న దివ్యాంగులు



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 26** నందవరం మండలంలో తొలగించిన దివ్యాంగుల పింఛన్లను వెంటనే పునరుద్దరించాలి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల అధ్యక్షులు జే.శివారెడ్డి గౌడ్ ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్‌లో, రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి నివాసంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు నందవరం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే.శివారెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నందవరం మండల పార్టీ అధ్యక్షులు జే శివారెడ్డి, రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనర్హత పేరుతో దివ్యాంగుల పింఛన్ల తొలగింపును ప్రారంభించిందని తెలిపారు. గ్రామ సచివాలయాల ద్వారా నోటీసులు జారీ చేయడం, ఈ నెల 27 నాటికి తొలగింపుల ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టడం ప్రభుత్వ విధానం అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 55,861 మంది దివ్యాంగులు పింఛన్లు పొందుతున్నారని, వీరిలో 48,032 మంది రీ వెరిఫికేషన్ ప్రక్రియలో హాజరయ్యారని తెలిపారు. వీరిలో 25%--%30 శాతానికి పింఛన్లు తొలగించబడే అవకాశం ఉందని, దాంతో 10,000 పైగా పింఛన్లు రద్దు అయ్యే పరిస్థితి ఏర్పడిందని అధికార వర్గాలు వెల్లడించాయి. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల ప్రకారం, ఎన్నికలకు ముందు పింఛన్లను రూ.3,000 నుంచి రూ.6,000 వరకు పెంచుతామని వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వేలల్లో పింఛన్లను తొలగించడం ద్వారా దివ్యాంగుల జీవితాలతో ఆటలాట చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రతినెలా కొన్ని పింఛన్లను తొలగిస్తూ, రీ వెరిఫికేషన్ ముసుగులో వేలాది పింఛన్లను రద్దు చేస్తోందని తెలిపారు. ప్రతి దివ్యాంగి పింఛను రూ.6,000 పొందడానికి కనీసం 40 శాతం వికలత్వం ఉండాలి. రీ వెరిఫికేషన్‌లో 40 శాతంలోపు ఉంటే పింఛను రద్దు అవుతుంది. వయసు 60 పైబడిన వారికి వ ృద్ధాప్య పింఛన్లు రూ.4,000 మాత్రమే ఇవ్వబడతాయి. బెడ్ లేదా వీల్ చైర్ పరిమితమై 85 శాతం కంటే ఎక్కువ వికలత్వం ఉన్నవారికి నెలకు రూ.15,000 పింఛన్లు యథావిధిగా కొనసాగుతాయి. నందవరం మండలంలో 165 పింఛన్లు అక్రమంగా తొలగించబడ్డాయని, వీరిలో చాలా మంది 20 ఏళ్లుగా పింఛన్లను పొందుతున్నారని, అప్పటి వైద్యులు 100% లేదా 80% అంగవైక్యతను గుర్తించి సర్టిఫికెట్లు జారీ చేసినప్పటికీ, ప్రస్తుత వైద్యులు 40 శాతంలోపు అంగవైక్యత చూపిస్తూ సర్టిఫికెట్లు జారీ చేయడం ఆశ్చర్యకరమని నేతలు అన్నారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వం తారుమారు సర్టిఫికెట్ల ఆధారంగా దివ్యాంగుల జీవితాలతో ఆటలు ఆడుతోంది, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని. దివ్యాంగుల పక్కన నిలబడటంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తి బాధ్యత తీసుకుంటుందని, తొలగించిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సచివాలయాలు ప్రజలకు నేరుగా సేవలు అందించే ప్రధాన కేంద్రాలుగా మారాయి. వేరువేరు శాఖల సిబ్బంది, వెలోరే అసిస్టెంట్లు, వాలంటీర్ల సహకారంతో, పింఛన్లు, సబ్సిడీలు, రేషన్, ఆరోగ్య మరియు సామాజిక సంక్షేమ పథకాలను సమయానికి చేరవేయడం సులభమైంది. గ్రామీణ ప్రాంతాల్లోని వ ృద్ధులు, దివ్యాంగులు, రైతులు, మరియు పేద కుటుంబాలు సచివాలయాల ద్వారా నేరుగా సంబంధిత సమాచారం పొందుతూ, అవసరమైన సౌకర్యాలను అప్పుడు పొందగలిగారు.

## మదాసి మదారి కురువ కుల సర్టిఫికెట్స్ వెంటనే జారీ చేయాలి..

### ఎమ్మెల్యే విరుపాక్షిని కలిసిన..

### రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రామకృష్ణ.



**హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 26** జిల్లాల పర్యటనలో భాగంగా మంగళవారం ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే విరుపాక్షిని కలిసిన ఆంధ్రప్రదేశ్ మాదాసి.. మదారి కురువ,కురుబ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రామక ృష? ఈ సందరరేగా ఎమ్మెల్యే విరుపాక్షిని శాలువాతో సన్మానించడం జరిగింది అనంతరం ఇరువురు చర్చించుకుంటూ రాష్ట్రంలో కురువలను ఏకతాటిపైకి తీసుకురావడంలో భాగంగానే ప్రకాశం గుంటూరు ప్రొద్దుటూరు తిరుపతి విస్త ృతంగా పర్యటించడం జరిగిందని ఇందులో భాగంగా నేడు ఆలూరు నియోజవర్గం చిప్పగిరిలోని స్వగ ృహంలో ఎమ్మెల్యే ను కలవడం జరిగిందని రాష్ట్రంలో మదాసి మాదారి కురువలు కుల సర్టిఫికెట్స్ జారీ విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కులం కానీ కుల సర్టిఫికెట్ జారీ చేస్తున్నారని ఎస్సీ జాబితాలో మదాసి మదారి కురువలుగా ఉన్న వారిని బీసీ బి కురుబ గా మార్చి కుల సర్టిఫికెట్ జారీ చేస్తున్నారని ఈ విషయం పైన ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్నామని కావున మీరు కుల సర్టిఫికెట్ జారీ విషయంలో చొరవ చూపాలని ఈ విషయం పైన అసెంబ్లీలో ప్రస్తావించాలని ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకువెళ్లి కురువలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే విరుపాక్షిని కోరారు..

## గణనాథుని ఆశీస్సులతో రైతు అభ్యున్నతి చెందాలి.

### టీడీపీ నేత నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు** ప్రస్తుతం రాష్ట్రంలో రైతన్న నష్టాల ఊబిలో ఉన్నారని గణనాథుని ఆశీస్సులతో ఈ ఏడాది పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని అభ్యున్నతి చెందాలని మసీదుపురం తెలుగుదేశం పార్టీ నాయకులు,మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ. మండల ప్రజలకు, రైతులకు, అధికారులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి పర్వదినాన వినాయకుడు రాష్ట్ర, మండల ప్రజలపై చల్లని చూపు చూసి పంటలు బాగా పండించాలని,సుఖ సంతోషాలతో ఉండాలని, పేదవానికి ఆకలి బాధ లేకుండా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండి కూటమి ప్రభుత్వానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆది దేవుడు అయినా గణపతి ఆశీస్సులు మండల, రాష్ట్ర ప్రజల పై ఎల్లప్పుడూ ఉండాలని, భక్తి భావంతో కులమతాలకు అతీతంగా పర్వదినాన్ని జరుపుకోవాలని, వినాయక ఉత్సవాలను దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. ఎలాంటి అపోహలకు పోకుండా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. నిమజ్జన సమయాల్లో వినాయక కమిటీలు జాగ్రత్తలు పాటించి ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.

## కనకవీడు గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ

### గ్రామ టిడిపి అధ్యక్షులు డబ్బా ఈరన్న,,,,,



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 26** నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా పంపిణీ చేశారుఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయానాగేశ్వరెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండల అధ్యక్షుడు కాశింవలి అధ్యక్షతన సహకార బ్యాంకు చైర్మన్ ధర్మపురం గోపాల్ సహకారంతో కనకవీడు టీడీపీ అధ్యక్షుడు డబ్బా ఈరన్న ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రం నుండి 280 బస్తాలు యూరియను 94 మంది రైతులుకు పంపిణి చేశారు. డబ్బా ఈరన్న మాట్లాడుతు మన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయానాగేశ్వర్ రెడ్డి మన నీయోజకవర్గానికి. రైతు పథంలో నడిపిస్తాడు అని అభివ ృద్ధి పథంలో నడిపిస్తాడు అని చెప్పడం జరిగింది. ప్రతి రైతు కూడా సేంద్రియ పద్దతులు పాటించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ రఘువీరా , టీడీపీ కార్యకర్తలు మోజెస్ ,పురుషోత్తం ఈరన్న, రాము ,తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా జీ.రంగన్న



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 26** ఒంగోలులో ఈనెల 23 నుండి 25 తేది వరకు జరిగిన సిపిఐ రాష్ట్ర 28వ మహాసభల్లో ఎమ్మిగనూరు పట్టణ కార్యదర్శి జి రంగన్నను సిపిఐ రాష్ట్ర సమితికి ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగిందని పట్టణ సిపిఐ,ప్రజా సంఘాల నాయకులు సమీవుల్లా,విజయేంద్ర, తిమ్మా గురుడు,వీరేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి రంగన్న విద్యార్థి రంగంలో పట్టణ నుండి జాతీయస్థాయి వరకు ఎదిగి అనేక విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించడం జరిగిందని, 2022లో సంవత్సరంలో విద్యార్థి ఉద్యమానికి స్వస్తిపలికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ టౌన్ సెక్రటరీగా ఎన్నికై పట్టణ ప్రజా సమస్యలపై రాజులేని పోరాటాల కొనసాగిస్తున్నారని వారు తెలిపారు. మరో పక్క పార్టీ ప్రజాసంఘాలను బలోపేతం చేస్తూ,నిత్యం ప్రజల్లో ఉంటూ,ప్రజా సమస్యల పరిష్కరణ దేయంగా ముందుకెళుతున్న విధానాన్ని రాష్ట్ర నాయకత్వం గుర్తించి రాష్ట్ర సమితికి ఎంపిక చేయడం జరిగిందని వారు తెలిపారు. భవిష్యత్తులో జి రంగన్న అంచలంచెలుగా ఎదిగి ఎమ్మినూరు పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని సందర్భంగా వారు కొనియాడారు.

## వసతి గృహాల విద్యార్థుల సంక్షేమం,సౌకర్యాల కల్పన పట్ల ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత: జిల్లా కలెక్టర్




**భూపాలపల్లి ఆగస్టు 26 పల్లె వెలుగు ప్రతినిధి:** విద్యార్థులు ఆరోగ్యవంతంగా, ఉత్సాహభరితంగా, విద్యలో స ృజనాత్మకంగా ముందుకు సాగేందుకు అందరూ క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.వసతి గ ృహాల విద్యార్థుల సంక్షేమం, సౌకర్యాల కల్పన పట్ల ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం నుండి ప్రత్యేక అధికారులు, పోలీస్, క్లస్టర్ అధికారులు వసతి గ ృహాలను తనిఖీ చేస్తూ వసతి గ ృహాల్లో మెనూ అమలు, సౌకర్యాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక, పోలీస్ అధికారులు విద్యార్థులతో కలిసి అల్పాహారం, మధ్యాహ్న భోజనం చేస్తూ విద్యార్థుల సమస్యలు,ఇబ్బందులను అడిగి తెలుసుకుంటున్నారని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు మీరు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా అధికారులకు తెలియజేయాలని సూచించారు. మీ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి, వారి విద్యాభివ ృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఉపాధ్యాయులు, వార్డెన్లు విద్యార్థులతో స్నేహితుల వలే ఉండాలని, వారిపై కాఠిన్యం చూపిస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైతే పోలీస్ కేసులు నమోదుతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేద విద్యార్థుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దీన్ని గమనించి, బాధ్యత తో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం క ృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పిల్లలను మన పిల్లల వలే చూడాలని వారు ఏదేని సమస్య ఎదుర్కొంటున్నా సఖ్యతతో పరిష్కరించాలని అపుడే విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా చక్కగా చదువుకోవడానికి ప్రశాంత వాతావరణం కల్పించినట్లు అవుతుందని తెలిపారు.





## రాజకీయాలకు అతీతంగా మానవత్వాన్ని చాటిన మైనంపల్లి హనుమంత్ రావు



**ఆల్వాల్ ఆగష్టు 26 పల్లె వెలుగు ప్రతినిధి బబికాంత్ల్ల** న్యూరో సమస్యలతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భారతీయ జనతా పార్టీ ఎస్.సి మోర్చా జనరల్ సెక్రటరీ రమేష్ కు ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు ఆర్థిక సహాయం అందజేశారు. కౌకూర్, భారత్ నగర్‌కు చెందిన రమేష్ ఈ నెల 7వ తేదీన ఆసుపత్రిలో చేరారు. అయితే, డిశ్చార్జ్ అయ్యేందుకు కావలసిన నిధులు లేకపోవడంతో, తన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఆసుపత్రిలోనే ఉండాల్సి వచ్చింది. ఈ విషయం ఆల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుడిమెళ్ల మల్లికార్జున్, 133వ డివిజన్ కార్పొరేటర్ జితేందర్‌నాథ్‌లు మైనంపల్లి హనుమంత్ రావు ద ృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మైనంపల్లి మానవత్వంతో ముందుకు వచ్చి, రమేష్ కుమార్తెకు ఎం.ఎస్.ఎస్.ఓ ట్రస్ట్ ద్వారా రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే, నిమ్స్ సూపరింటెండెంట్ సత్యనారాయణతో మాట్లాడి చికిత్సలో తగినన్ని రాయితీలు ఇవ్వాలని కోరారు. మైనంపల్లి ట్రస్ట్ చైర్మన్ బద్దం మోహన్ రెడ్డి స్వయంగా నిమ్స్‌కు వెళ్లి సూపరింటెండెంట్‌తో మాట్లాడారు. ఈ సహాయానికి సహకరించిన మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌకూర్ జనప్రియకు చెందిన పెద్దలు శ్రీనివాస్ రావు, భువన్, కె. మోహంతి, రాజేందర్ శర్మ, పంకజ్ త్రిపాఠి పాల్గొన్నారు.

## మ ృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**తలకొండపల్లి ఆగస్టు26 పల్లె వెలుగు దినపత్రిక** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామాన్నికి చెందిన సిరిగిరి ప్రమీలమ్మ మ ృతిచేదడం జరిగింది ఈ విషయం తెలుసుకొన్ని మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నగారి పిలుపు మేరకు ఆచారి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో పడకల్ బీజేపీ పార్టీ కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులను కలిసి పరమశించి కార్యకర్తలు అందరు కలిపి తమవంతు సహాయంగా 3500/రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పడకల్ బీజేపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి ఆగస్టు 26 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వినాయక చవితి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను శాంతి, సమన్వయ వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రతిషి‘ంచిన విగ్రహాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని జిల్లా యంత్రాంగం అన్ని పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు.విగ్రహాల ప్రతిషా‘పన నుండి నిమజ్జనాల వరకు ఎటువంటి అంతరాయం కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా భక్తులకు సూచించారు.ప్రజలందరూ యంత్రాంగం సలహాలు, సూచనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వినాయక చవితి పండుగను, నవరాత్రులను దిగ్విజయంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా విగ్రహాలు ప్రతిష‘ లో విద్యుత్ ప్రమాదాలు వాటిల్లకుండా రక్షణ చర్యలు పాటించాలన్నారు. వర్షం వల్ల విద్యుత్తు ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉందని, ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## పర్యావరణ కాపాడడానికే ప్రాధాన్యతనిస్తూ మట్టి గణపతుల తయారీ

### -కొర్కిశాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేష్



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 26** పర్యావరణాన్ని కాపాడేందుకే ప్రాధాన్యతనిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామంలో గల మోడల్ స్కూల్ లోని విద్యార్థులు తమ చేతులతో మట్టి గణపతులను తయారు చేసి..వాటిని ప్రతిష్టించి..ముందస్తుగానే మంగళవారం రోజున వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేష్ మాట్లాడారు. నేటి సమాజంలో కాలుష్యం పెరిగి..పర్యావరణానికి హాని కలిగి..ఓజోన్ పొర దెబ్బతిని..అనేక విపత్తులు సంభవిస్తున్న తరుణంలో..పర్యావరణాన్ని కాపాడుతూ..పండుగలను జరుపుకోవాల్సిన ఆవశ్యకతను ఈ తరం పిల్లలకు తెలియజేయడమే తమ లక్ష్యమన్నారు. మట్టి గణపతుల తయారీతో విద్యార్థులలో స ృజనాత్మకత పెరగడమే కాకుండా..పర్యావరణ స్ప ృహ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని నన్నూరు గ్రామానికి చెందిన రౌడీషీటర్ బోయ తోట శివకు జీవిత ఖైదు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆటో డ్రైవర్ అజంఖాన్ సలాంబాషాను కత్తితో పొడిచి హత్య చేసిన కేసులో కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి ఈ శిక్షను ఖరారు చేశారు. దీంతో పాటు రూ.5 వేల జరిమానా కూడా విధించారు.

**కేసు వివరాలు:** 2017, నవంబర్ 19న రాత్రి 7.30 గంటల సమయంలో అజంఖాన్ సలాంబాషా జామియా మసీదు వద్ద టీ హోటల్లో ఉండగా, రౌడీషీటర్ బోయ తోట శివ అతడితో గొడవపడ్డాడు. తనకు ఎదురు చెప్పాడనే కోపంతో అజంఖాన్‌ను కత్తితో దారుణంగా పొడిచి హత్య చేశాడు. మ ృతుడి సోదరుడు అజంఖాన్ శాలి భాష ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ ఎం.చంద్రబాబు నాయుడు కేసు నమోదు చేశారు. అప్పటి ఇన్‌స్పెక్టర్లు ఎ.శ్రీనివాసులు, సి.మహేశ్వరరెడ్డి, పి.నాగరాజు యాదవ్ కేసు విచారణ చేసి బోయ తోట శివపై చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో కోర్టు ఈ మేరకు తీర్పునిచ్చింది. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వెంకటరామిరెడ్డి వాదించారు.

**పోలీసులకు ఎస్పీ అభినందనలు:** ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. డీఎస్పీ జె.బాబుప్రసాద్, రూరల్ సీఐ ఎం.చంద్రబాబు నాయుడు, ఓర్వకల్లు ఎస్ఐ యు.సునీల్ కుమార్ సహా సాక్షులను కోర్టులో హాజరు పరిచిన కానిస్టేబుల్స్ కే.మద్దిలేటి, వి.నాగరాజు, వై.శివ ప్రసాద్ రెడ్డిలను ఆయన ప్రశంసించారు.

## ఎమ్మిగనూరు నూతన అసెంబ్లీ కమిటీ అధ్యక్షుడిగా ఆంధ్రీ బంగారప్ప ఎన్నిక

### కర్నూలు జిల్లా నూతన ఇంచార్జిగా మంచాల లక్ష్మీనారాయణ ఎన్నిక



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 26** బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మిగనూరు నూతన కమిటీ ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మరియు రాయలసీమ జోనాలు ఇన్చార్జి మంచాల లక్ష్మీనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం కర్నూలు జిల్లా అధ్యక్షులు గుదిపి సామేలు మరియు కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నూతన అసెంబ్లీ కమిటీ ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులైన మంచాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమయమానం పాటించి బహుజన సమాజ్ పార్టీని కర్నూలు నియోజకవర్గంలో బలవపేతం చేయాలని పూర్వ వైభవం తీసుకురావాలని అసెంబ్లీ కమిటీ సభ్యులకు అదేవిధంగా బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అయిన గుదిపి సామేలు ఎమ్మిగనూరు అసెంబ్లీ కమిటీ పేర్లు చదువుతూ

అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి నాగన్న ,
అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిన్న మద్దిలేటి,
అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు అంధ్రి బంగారప్ప,
అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మహేంద్ర
అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాజు
అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి రాజేష్
అసెంబ్లీ నియోజకవర్గ ట్రెజరర్ బాలు

అసెంబ్లీ నియోజకవర్గ సలహాదారు చంద్రశేఖర్ అసెంబ్లీ నియోజకవర్గ సలహాదారు ఆర్రౌడే లను ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి చిన్న నాగరాజు ఆలూరు నియోజకవర్గం కార్యదర్శి కౌల్యాట్లయ ,బహుజన సమాజ్ పార్టీ నాయకులు భీమన్న, ఏసన్న, తదితరులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధినాయకత్వం కర్నూలు జిల్లాకు ఇన్చార్జిగా రాష్ట్ర కార్యదర్శి మరియు రాయలసీమ జోనల్ ఇంచార్జ్ మంచాల లక్ష్మీనారాయచే ని ఎంపిక చేయడం జరిగింది అందులో భాగంగానే జిల్లా నాయకులు, అసెంబ్లీ నాయకులు కలిసి లక్ష్మీనారాయణ కి శాలువాతో ఘన సన్మానం చేశారు

## వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని కలిసిన యువనేత బుట్టా ప్రతుల్



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 26** తాడేపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో, మాజీ ముఖ్యమంత్రి మరియు పార్టీ అధినేత వై,యస్ జగన్ మోహన్ రెడ్డి ని, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక కుమారుడు, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతుల్ మర్యాదపూర్వకంగా కలిశారు. భేటీలో యువతకు తీసుకువచ్చే అవకాశాలు, నియోజకవర్గ అభివ ృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలపై చర్చ జరిగింది. వైయస్ జగన్ యువ నేతల సేవా శక్తిని ప్రశంసించి, ప్రజల సంక్షేమం కోసం మరింత క ృషి చేయాలని వారు అన్నారు

## మెడికవర్ మదర్ థెరిస్సా ఇంటిగ్రేటి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**సి బెళగల్ పల్లెవెలుగు ఆగస్టు 26** మేడికవర్ హాస్పిటల్ మదర్ థెరిస్సా ఇంటిగ్రేటి నేషనల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సి బెలగల్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం ప్రిన్సిపల్ చింతలయ్య అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా 200 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు 140 మంది విద్యార్థులకు ఈసీజీ గుండె ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు 60 మంది విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు వీరిలో పదిమంది విద్యార్థులకు ద ృష్టిలోపం ఉందని వారికి కంటి అద్దాలు వాడాలని విద్యార్థులకు సూచించారు ఈ సందర్భంగా మిడిల్ కవర్ హాస్పిటల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 104 మంది విద్యార్థులకు ఫిజియోథెరపీ ఈసీజీ గుండెకి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు గ్రామంలో ప్రిన్సిపల్ చింతలయ్య డాక్టర్ మహమ్మద్ ఇమ్రాన్ నాగార్జున కంటి వైద్యులు ఎల్ డి మని ఇంతియాజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## విఘ్నేశ్వరుని దయతో విఘ్నాలన్నీ తొలగాలి




భూపాలపల్లి ఆగస్టు 26 పల్లె వెలుగు ప్రతినిధి: వినాయక చవితి పర్వదినం సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలంతా కుటుంబ సమేతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది.. పూజించేది విగ్నేశ్వరున్నే అని, విగ్నేశ్వరుని అనుగ్రహముతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎలాంటి విఘ్నాలు రాకుండా నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ప్రతి ఇంటిలో మట్టి గణపతిని పూజించాలని, పర్యావరణహిత మట్టి గణపతిని పూజించడం శ్రేష్టమని ఎమ్మెల్యే అన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకున్ని ప్రార్థించి దేవ దేవుని అనుగ్రహం పొందాలని కోరారు.

# మట్టి గణపతిని పూజిద్దాం- పర్యావరణాన్ని రక్షిద్దాం

### ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఉపయోగం వల్ల మానవ మనుగడకు ముప్పు

### ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో డిఎస్పి బుర్రి శ్రీనివాసులు,ఆర్టీసీ డి.ఎం యాదయ్య



నాగర్ కర్నూల్ ఆగస్టు26 పల్లె వెలుగు దినపత్రిక నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(ఐజెయు) పట్టణ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొడ్డుపల్లి మల్లేష్,శ్రీశైలం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం ఘనంగానిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు,ఆర్టీసీ డి.ఎం యాదయ్య,మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డిలుహాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక డిఎస్పి బుర్రి శ్రీనివాసులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా మనం నదులను,చెరువులను కలుషితం చేయకుండా ప్రక ృతికి మేలు చేస్తున్నాం.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిని మాత్రమే కాకుండా మానవ ఆరోగ్యానికీ హానికరంగా మారుతున్నాయి.పర్యావరణ పరిరక్షణ కోసం పట్టణ జర్నలిస్టు మిత్రులు చేస్తున్న మట్టి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.జర్నలిస్టులు వార్తలు అందించేవారే కాకుండా,సమాజాన్ని మార్గనిర్దేశనం చేసే బాధ్యతా మూర్తులు కూడా అని ఈ కార్యక్రమం ద్వారా వారు చూపిన చొరవ అభినందనీయమన్నారు ప్రజలు పెద్ద సంఖ్యలో మట్టి వినాయకులను స్వీకరించి పర్యావరణ హితంగా పండుగ జరుపుకోవాలన్నారు.డీజే సౌండ్స్ వాడటం వల్ల వ ృద్ధులు చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కూడా భక్తి భావంతో పూజలు అందించి సహ ృదయంతో మంచి వాతావరణంలో అందరూ కలిసిమెలిసి నిమర్జనం కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీ.ఐజోగమ్మ, టీయూడబ్ల్యూజే (ఐజేయు )ఎలక్ట్రానిక్ విభాగం జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, టీయూడబ్ల్యూజే (ఐజేయు) తాలూకా అధ్యక్షులు సందుయాదగిరి,ఉపాధ్యక్షులు ధర్వేశ్,సీనియర్ పాత్రికేయులు కందికొండ మోహన్,హకీం కిషోర్, ప్రసాద్ సాగర్,భరత్, ఫోటోగ్రాఫర్ భూషిపాగా శ్రీను,గంధం ప్రసాద్, నేతాజీ గౌడ్,అంతటి బాలు,మహ్మద్,బుశెట్టి హర్ష,సామాజిక ఉద్యమకారుడు వావిలాల రాజశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల బ్యూరో ఆగస్టు 26, పల్లె వెలుగు ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రజల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మురళీక ృష? తో కలిసి పట్టణంలో అమ ృత్ 2.0లో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ఇంటింటికి శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, అమ ృత్ 2.0 ద్వారా అన్ని నివాసాలకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి మోహన్ తో కలిసి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, పరిసరాలు పరిశీలించారు. విద్య రంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పాడైన ఆర్.ఓ. ప్లాంట్ స్థానంలో క్రొత్తది ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎం.పి.సి. విద్యార్థులకు, 10వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోర్టబుల్ మైకు సెట్ అందజేసిన జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి.



శామిర్ పేట్ ఆగస్టు 26 పల్లె వెలుగు ప్రతినిధి బబికాంత్ తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల అసెంబ్లీకి మైక్ సెట్ సౌకర్యం లేదు అని ఉపాధ్యాయులు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డిలి ద ృష్టికి తీసుకు వెళ్ళగానే వెంటనే స్పందించి ఈ రోజు పాఠశాల విద్యార్థులకు అసెంబ్లీ కొరకు మంచి నాణ్యమైన పోర్టబుల్ మైక్ సెట్ ని నూతనంగా పాఠశాలకు విచ్చేసిన ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రభుత్వం కల్పించే అన్ని సదుపాయాలు ఉపయోగించుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తూంకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్,మున్సిపల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బోల్లబోయిన నాగమణి ,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి ,టీఆర్ రవీందర్ గౌడ్ ,బాణాల భూపాల్ రెడ్డి ,గట్టు ప్రదీప్ కుమార్ ,మన్నే బిక్షపతి ,రామిడి శశిధర్ రెడ్డి ,రామాలయం ధర్మకర్త తూంకుంట జగదీష్ గౌడ్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు వజ్జల శేశాంత్ రెడ్డి,వనజ,రజిని ,వరలక్ష్మి ,మహేష్ ,రవి తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ.



మంచిర్యాల బ్యూరోఆగస్టు 26, పల్లె వెలుగు బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో మట్టి వినాయకుల పంపిణీ చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... బెల్లంపల్లి పట్టణంలో గణేశ నవరాత్రి వేడుకల సందర్భంగా పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రజల్లో పర్యావరణ అవగాహన పెంపొందించేందుకు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల బదులుగా మట్టి వినాయకులను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ మూవీ, టీవీ, డిజిటల్ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుష్కర మహోత్సవ కార్యక్రమం.

### ముఖ్య అతిథిగా గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.





మంచిర్యాల బ్యూరో ఆగస్టు 26, పల్లె వెలుగు తెలంగాణ మూవీ, టీవీ, డిజిటల్ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుష్కర మహోత్సవం కార్యక్రమంలో కార్మిక, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అసోసియేషన్ సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..... సినిమా ఇండస్ట్రీ చాలా పెద్దదని అనుకుంటారు కానీ జూనియర్ ఆర్టిస్టుల సమస్యలు చాలా కఠినంగా ఉంటాయని వరంగల్ లోనే చదువుకుంటున్న సమయంలో తెలిసిందన్నారు.ప్రభుత్వం తరపున ఆర్టిస్టులకు పూర్తి భరోసా ఇస్తూ త్వరలోనే ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేస్తానని అన్నారు. ఆర్టిస్టులకు కావలసిన ఆఫీస్ బిల్డింగ్ కోసం కలెక్టర్ కు లేఖ రాసినట్టు, ముఖ్యమంత్రికి కూడా దీనిపై ప్రస్తావన చేస్తానని హామీ ఇచ్చారు. ఆరోగ్యశ్రీ సదుపాయం, ఇందిరమ్మ ఇళ్ళు అంశాలను సీఎం ద ృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఆర్టిస్ట్ పెన్షన్ విషయంలో ఢిల్లీ స్థాయిలో కూడా ఇనార్మేషన్ అండ్ బ్రాడ్ క్యాస్టింగ్ మినిస్ట్రీకి లేఖ రాసే ప్రయత్నాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూవీ, టీవీ, ఆర్టిస్ట్ ల అసోసియేషన్ సభ్యులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ సరళ




మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 26 జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పెద్ద కోమటిపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో డాక్టర్ సరళ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో 55 మందికి వైద్య పరీక్షలు చేసి ఒకరిని జ్వర పీడితినిగా గుర్తించి రక్తనమును తీసి ల్యాబ్ కు పంపినారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యాధికారిణి మాట్లాడుతూ వర్షాలు అధికంగా ఉండడం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,వేడివేడి ఆహార పదార్థాలు తినాలని ,కాచి చల్లార్చిన నీరు తాగాలని, ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలువ ఉన్న ప్రదేశం గుర్తించి వాటిని తీసివేయాలని ,దోమలు పెరగకుండా చూసుకోవాలని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు వహించాలని ప్రజలకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్ ,హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి ,ఏఎన్ఎం రజిత ,ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్ గురించి విద్యార్థులకు మోటివేషన్ చేసిన మోటివేషన్ స్పీకర్ ప్రకాష్

### మోటివేషన్ స్పీకర్ మరియు రితిన్స్ అకాడమీ డైరెక్టర్ ప్రకాష్



పల్లె వెలుగు/జహీరాబాద్: జహీరాబాద్ వశిష‘ డిగ్రీ కళాశాలలో జయ విజ్ఞాన భారతి స్థాపకుడు డా.పెద్దగొల్ల నారాయణ గారు నిర్వహించిన ట్రైన్ దా మైండ్ ప్రోగ్రామ్ లో డిగ్రీ విద్యార్థులకు మోటివేషన్ స్పీకర్ మరియు రితిన్స్ అకాడమీ డైరెక్టర్ ప్రకాష్ గారు డిగ్రీ తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలకు ఎన్నో అవకాశాలు ఉంటాయి అవ్వని సద్వినియోగం చేసుకొని మీరు అనుకున్న లక్ష్యం చేరుకొని మీ తల్లితండ్రులు మీ పట్ల కంటున్న కలలను నిజం చేసి ఎవరి జీవితాలను వారే చక్కనైన మార్గంలో దిద్దుకొని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగాలి సమయాన్ని వ ృధా చేయకుండా ఖచ్చితంగా ప్రతి ఒక్కరికీ ఒక లక్ష్యం అంటూ ఉండాలి అని మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ గారు తెలియచేయడం జరిగింది.వశిష‘ డిగ్రీ కళాశాల యాజమాన్యం మరియు జయ విజ్ఞాన భారతి స్థాపకుడు డా.పెద్దగొల్ల నారాయణ మరియు సీనియర్ జర్నలిజం మన తెలంగాణ రిపోర్టర్ షకీల్ అందరూ మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ గారిని శాలువాతో సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జయ విజ్ఞాన భారతి స్థాపకుడు డా.పెద్ద గొల్ల నారాయణ,వశిష‘ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మారుతి రావు ,కళాశాల డైరెక్టర్లు,సీనియర్ జర్నలిజం మన తెలంగాణ రిపోర్టర్ షకీల్,కళాశాల అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు ఎస్ ఈసి కసరత్తు

### వచ్చేనెల 2న ఓటర్ల తుది జాబితా విడుదల

### పోలింగ్ కేంద్రాలు నిర్వహణపై ఆదేశాలు



పల్లె వెలుగు తెలంగాణ బ్యూరో/ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వంతో పాటు పార్టీలు సన్నద్ధం కావడంతో తాజాగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ ఈసీ) ఏర్పాటు ప్రక్రియను స్పీడ్ అప్ చేసింది ఎన్నికల నిర్వహణకు ముఖ్యమైన తుది వోటర్ల జాబితా రూపొందించేందుకు దశరథ్ చేస్తుంది ఈ నేపథ్యంలో ఇవాళ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు తోది ఓటరు జాబితా విడుదలకు తెలంగాణ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది ఈ మేరకు స్టేట్ ఎలక్షన్ కమిషనర్ రాణి కుముదిని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామపంచాయతీలో వార్డుల వారిగా తుది హెూటల్లో జాబితాను సెప్టెంబర్ 2న ప్రదర్శించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈనెల 28న గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రదర్శిస్తారు. ఈనెల 29న జిల్లా ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినున్నారు. ఈనెల 30న మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 28 నుంచి 30 వరకు ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు స్వీకరిస్తారు వాటిని పరిశీలించి పరిష్కరించనున్నారు. వచ్చేనెల రెండున తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నారు.

## మల్కాజ్గిరి నియోజకవర్గంలో మట్టి గణపతుల కొరత భక్తులు ఆందోళన.

అల్వాల్ ఆగస్టు 26 (పల్లె వెలుగు) ప్రతినిధి బబికాంత్ మల్కాజ్గిరి నియోజకవర్గం,అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో వినాయక చవితి వేడుకలు సమీపిస్తుండగా, మట్టి గణపతుల విగ్రహాల కొరత తీవ్రంగా కనిపిస్తోంది.ప్రతి ఏటా కార్పొరేటర్లు, జిహెచ్ఎంసి అధికారులు సమన్వయంతో మట్టి గణపతులను పంపిణీ చేస్తుండగా, ఈసారి తగినంత విగ్రహాలు అందుబాటులో లేకపోవడం వల్ల భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. పర్యావరణ హితమైన మట్టి గణపతులు లేకపోవడంతో అనేక కుటుంబాలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నాయి. చెరువులు, కుంటల్లో కాలుష్యం పెరగకుండా ప్రభుత్వం, పర్యావరణ సంస్థలు మట్టి గణపతులను వినియోగించమని ప్రతి సంవత్సరం పిలుపునిస్తూనే ఉన్నా, మార్కెట్‌లో సరిపడా విగ్రహాలు లభించకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రజల డిమాండ్ జిహెచ్ఎంసి అధికారులు,సంబంధిత విభాగాలు ముందుకు వచ్చి సరఫరా చర్యలు చేపట్టాలి.మట్టి గణపతులు సకాలంలో అందుబాటులోకి రావాలి.భవిష్యత్తులో ఇలాంటి కొరతలు రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలి.



# విద్యుత్ చార్జీల నిలువు దోపిడిని ఆపాలి

## స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి
## ప్రజా సంఘాల ఐక్యవేదిక ధర్నా

**ఆళ్లగడ్డ ప్రతినిధిఆగష్టు 26, పల్లె వెలుగు** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ బిల్లుల పేరుతో చేసే నిలువు దోపిడీలను ఆపాలని, ప్రజలకు భారమైన స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు, సిపిఎమ్, సి ఐ టి యు, రైతు సంఘం, వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆళ్లగడ్డ ఆర్టీసీ బస్టాండ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు పెరిగిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా, ట్రూ అప్, ఇంధన సర్దుబాటు చార్జీల విధింపు విధానాన్ని పూర్తిగా తొలగించాలని, అదనపు విద్యుత్ బారాలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు పెట్టడం మానుకోవాలని ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందరరేగా జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు బీరువాల భాష, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. రామచంద్రుడు, సిఐటియు ఆళ్లగడ్డ నాయకులు రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షుడు గురెడ్డి, హ్యూమన్ రైట్స్ సంస్థ నాయకులు, న్యాయవాది గౌస్, మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెన్నం సుధాకర్, రాయలసీమ అధ్యక్షుడు నేగల యేసు, ఎస్ డి పి ఐ జిల్లా నాయకులు ఫక్రుద్దీన్, ఆళ్లగడ్డ నాయకులు ముక్తార్ భాషా, జాఫర్, హ్యూమన్ రైట్స్ ఆళ్లగడ్డ నాయకులు పెద్ద ఓబయ్య , విద్యార్థి, యువజన, ఆటో సంఘాల నాయకులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజల పైన 32 వేల కోట్లు భారం వేసిందనీ, నాడు వ్యతిరేకించిన, ఎన్నికల సమయంలో విద్యుత్ చార్జీలు పెంచనని హామీ ఇచ్చి, స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టమని చెప్పిన టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రూ అప్ సర్దుబాటు చార్జీల పేరుతో అదనంగా కరెంటు బిల్లు వసూలు చేస్తున్నారన్నారు. ఇంధన సర్దుబాటు చార్జీలు, గత పది సంవత్సరాల్లో ప్రజానీకం వాడుకున్న కరెంటుకు కాను మళ్లీ అదనపు చార్జీలు ప్రస్తుత బిల్లులలో కలిపి వసూలు చేస్తున్నారన్నారు . వీటన్నింటి వల్ల విద్యుత్ చార్జీల భారం విపరీతంగా పెరిగి తెలుగుదేశం సంవత్సర పరిపాలన కాలం లోనే 2787 కోట్ల రూపాయల భారం వేసిందన్నారు. ఈ తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం గత ప్రభుత్వం అలాగే కూటమి ప్రభుత్వం నీవు దొంగ అంటే నీవు దొంగ అని ఒకరినొకరు విమర్శించడం చేస్తున్నారని అన్నారు. కరెంటును ప్రైవేట్, కార్పొరేట్లకు అప్పగించే కుట్రలో భాగంగానే స్మార్ట్



మీటర్లు బిగించి విద్యుత్ విధానంలో మార్పులు చేసే సెల్లులకు రీఛార్జ్ చేసుకునే విధంగా ముందుగానే డబ్బులు చెల్లించి కరెంటు కొనుక్కునే పరిస్థితి తీసుకు వస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ బిల్లుల పేరుతో చేసే మోసాలను నుండి ప్రజల్ని కాపాడేందుకు చైతన్యం కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తామని అందుకు ప్రజలందరూ కూడా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు షాషావలి, మాలల సంక్షేమ సంఘం నాయకులు కరుణాకర్, సామేలు, ఆనంద్, ఓబులేసు, నాగేష్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు జి శంకరయ్య, కే.వలి, గిరిజన సంఘం నాయకులు తిరుపాల్ నాయక్, విద్యార్థి సంఘాల నాయకులు, నూర్ భాషా, బైజాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 26 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని ఓబులంపల్లి గ్రామం లోని రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం మండల తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశాల మేరకు ఈరోజు రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఓబులంపల్లి గ్రామానికి మొత్తం 10 టన్నుల యూరియాను ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఈ యూరియాను ఇప్పటికే రైతులందరికీ పంపిణీ చేయడం జరిగిందని తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు.

## మట్టి వినాయకులే పర్యావరణానికి మేలు..



**వెలుగోడు, ఆగస్టు 26పల్లె వెలుగు :**వినాయక చవితి సందరరేగా వెలుగోడులో మంగళవారం పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా అన్నారపు శేషిరెడ్డి చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారైన విగ్రహాలను నదులు, చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల తీవ్ర జల కాలుష్యం ఏర్పడుతున్నదని పర్యావరణ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగిస్తూ పూజలు జరపడం శ్రేయస్కారమని సూచించారు ఈ కార్యక్రమంలో మండ్ల శంకర్ రెడ్డి. రఘు స్వామి రెడ్డి. సూర్యనారాయణ. మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం. క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్. అమీర్ ఖాన్. మెడికల్ స్టోర్ బలుసా రాము. సంజీవయ్య. జనార్ధన్. బంకు శీను. కిరణం నాగార్జున. మీసేవ నాగరాజు. తాళ్లూరి రవి. నాగేంద్ర. వాసవి యూత్.వాసవి క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.అంతేకాదు, మతసామరస్యంతో పండుగను జరుపుకోవాలని కార్యక్రమ నిర్వాహకులు అందరికీ సందేశం అందించారు.

# రెవెన్యూ రికార్డులను తనిఖీ చేసిన .. జిల్లా అదనపు కలెక్టర్



**సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులన పెండింగ్ లేకుండా నిబంధనల మేరకు జారీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలిపారు.**

**మేడ్చల్ పల్లె వెలుగు 26:** రెవెన్యూ రికార్డులను తనిఖీ చేసిన ..... జిల్లా అదనపు కలెక్టర్ ... సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులన పెండింగ్ లేకుండా నిబంధనల మేరకు జారీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలిపారు. వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం చేసుకున్న దరఖాస్తులను క్షుణ?ంగా పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా సత్వరమే జారీ చేయాలని ఆయన తెలిపారు. మంగళవారం బాచ్‌పల్లి మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్ తహాశీల్లార్ కార్యాలయాన్ని ఆకస్మింకగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులను, పరిపాలన పరమైన రిజిష్టర్లను ఆయన పరిశీలించారు. ప్రజల అవసరాల దృష్టిలో పెట్టుకొని కులం, లోకల్ (స్థానికత) సర్టిఫికెట్లు, ఆదాయం, ఇతరాత్ర సర్టిఫికెట్ల జారీ నిమిత్తం చేసుకున్న దరఖాస్తును పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. నిర్దేశించిన సమయంలోపు సర్టిఫికెట్లను జారీ చేయాలని ఆదేశించారు. సర్టిఫికెట్ల



జారీలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. పరిపాలన పరమైన ఫైళ్ళను పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే సిబ్బంది , శిక్షణ పొందిన సర్వేయర్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఆర్‌డి ఓ శ్యామ్‌ప్రసాద్, ఆర్‌ఐ లు రేణుక, భానుచందర్, సర్వేయర్ సంధు , రెవెన్యూ సిబ్బంది ,పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ బి సి కాలువలో జారిపడిన వ్యక్తి దుర్మరణం



**బనగానపల్లె ఆగష్టు 26 పల్లె వెలుగు** మండల పరిధిలోని బత్తలూరు గ్రామానికి చెందిన రైతు కురువ రామనాథ్ 35 సంవత్సరాలు దుర్మరణం చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు గత ఆదివారం ప్రమాదవాశాత్తు ఎస్ ఆర్ బి సీ కాల్వలో జారిపడ్డాడు అదినమే పోలీసులు కాల్వ వెంబడి గాలించినప్పటికీ అతని ఆచూకి దొరకలేదు. మంగళవారం రాళ్ల కొత్తూరు సమీపంలో ఉన్న కంకర్ ఫ్యాక్టరీ వద్ద కాలువలోమృతుని శవం బయటపడింది. పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.మృతునికి భార్య పిల్లలు వున్నారు.

## దోమల నివారణకు గాంభుసియ చేప పిల్లల విడుదల.



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 26 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని దొమ్మర కాలనీ, పాలసాగరం రోడ్డు పడకండ్ల సచివాలయాల పరిధిలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో మంగళవారం దోమల లార్వా నివారణకు గాను గాంభూషియా చేపలను ఆరోగ్యశాఖ అధికారులు నీటిలో విడుదల చేశారు. సుమారు నాలుగు వేల సంఖ్యలో చేప పిల్లలను అధికారులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా ఆఫీసర్ చంద్రశేఖర్, సబ్ యూనిట్ ఆఫీసర్ శివచంద్రారెడ్డి, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి ఏఎన్ఎంలు శానిటేషన్ సెక్రటరీ లు కృష? అరుణ్ సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజలకు,రైతులకు కష్టాలు, కన్నీళ్లే .

**- రైతుల బాధలు గాలికి వదిలేసిన రేవంత్ రెడ్డి సర్కార్**

**- తెలంగాణ రాష్ట్రం అంతటా యూరియ కోసం రైతుల కష్టాలు అంతా ఇంతా కాదు**

**- పరిపాలన గాలికి వదిలేసి కాంగ్రెస్ నేతలు డిల్లి టూర్లు,యాత్రల మీదా ధ్యాస.**

**- జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ పోరిక గోవింద్ నాయక్..**

**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 26(పల్లె వెలుగు**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే ప్రజలకు,రైతులకు కష్టాలు,కన్నీళ్లు అన్నట్టుగా రేవంత్ రెడ్డి పరిపాలన ఉంది



అని,ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ నేతలు,నాయకులు రాష్ట్రంలో పరిపాలన గాలికి వదిలేసి ఢిల్లీకిటూర్లు,యాత్రలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న సొసైటీ వద్ద యూరియా కోసం బారులుగా నిల్చుని ఉన్న రైతుల వద్దకు వెళ్లి వారు పలకరించి వారి యొక్క బాధలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందరరేగా మాట్లాడుతూ రాష్ట్రంలో గత 20 ఏళ్ల క్రితం సొసైటీల వద్ద రైతులు చెప్పులు వరుసలో పెట్టి రైతులు,మహిళలు సైతం ఉదయం నుంచి సాయంకాలం వరకు లైన్లో నిల్చుండి అనేక రకాలుగా అవస్థలు పడేవారని ఆనాటి రోజులు మళ్లీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మళ్ళీ వచ్చాయని రైతులు అంటున్నారు.ప్రస్తుతం యావత్ తెలంగాణ రాష్ట్ర మొత్తం యూరియా కొరత ఉంది అని అన్నిచోట్ల రైతులు యూరియా కోసం అష్ట కష్టాలు పడుతున్నారు.మంత్రి గారు ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు జిల్లాలో యూరియా కొరత అధికంగా ఉందని అధికారులకు పలుమార్లు యూరియా రైతులకు సరిపడా సరఫరా చేయాలని కోరిన కూడా ఫలితం మాత్రం శూన్యం అంతే కాకుండా స్వయంగా ఈరోజు జిల్లా వ్యవసాయ అధికారులు సొసైటీ వద్ద వివరణ కోరగా సరైన సమాధానం లేక చేతులెత్తేసే పరిస్థితి ఉందని అన్నారు. అటు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి సరిపడా యూరియా దిగుమతి కాలేదు అని నెపం వేస్తూ అటు బిజెపి ఎంపీలు మాత్రం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృత్రిమ యూరియా కొరత సృష్టించిందని రాష్ట్ర ప్రభుత్వంపై నింద వేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం రైతులను మాత్రం సొసైటీల వద్ద బారులు తీస్తూ లైన్లో నిలబెట్టి రైతులను అష్ట కష్టాలకు గురిచేస్తునాయి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయకుండా చోద్యం చూస్తున్నయని అన్నారు. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ లేనియెడల ప్రధాన ప్రతిపక్ష పార్టీగా భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర రైతుల పక్షాన నిలబడి రైతుల యొక్క మేలుకొరకై వారి యొక్క ప్రజాప్రయోజనాలు కాపాడుట కోసం ఎంతవరకైనా తెగించి పోరాడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలో వంచైనా రైతులకు యూరియా సరిపడే విధంగా పోరాటం చేస్తామని అన్నారు.

## అహోబిలంలో ఘనంగా 44 వ పీఠాధిపతి జయంతి వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 26 పల్లె వెలుగు** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో మంగళవారం సాయంత్రం అహోబిల మఠం 44 వ పీఠాధిపతి శ్రీవన్ శటగోప శ్రీ వేదాంత దేశిక యతీంద్ర మహదేశికన్ స్వామి వారి 130 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా దేవస్థానం ప్రధానార్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ ప్రహ్లాద వరద స్వామి,శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాడవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనియార్ సౌమ్యనారాయణ, వేద పండితుల బృందం పాల్గొన్నారు.

## పర్యావరణ హిత ఎకో-ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాల పంపిణీ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగష్టు 26, పల్లె వెలుగు** జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆళ్లగడ్డ లోని నాలుగు రోడ్ల సర్కిల్ లో ఆళ్లగడ్డ డీఎస్పీ కె.ప్రమోద్ 100 కుటుంబాలకు ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాలను పర్యావరణ హితంగా జరుపుకోవాలని అన్నారు. కాలుష్యాన్ని నివారించి సుస్థిరమైన ఉత్సవ సంస్కృతి ఏర్పరుచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ పట్టణ సిఐ యుగంధర్, ఎస్ఐలు జయప్ప, నగీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిటిష్ కాలం నాటి ఆర్. అండ్ బి అతిథి గృహానికి పొంచి ఉన్న చెట్టు ప్రమాదం..

**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 26 ( పల్లె వెలుగు**







ములుగు జిల్లా మండల కేంద్రమైన నూగూరు వెంకటాపురం పట్టణంలో, బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన రోడ్లు భవనాల శాఖ అతిథి గృహానికి, భారీ వృక్షం అతిథి గృహం భవనం పైకి వంగి, ఏ క్షణంలో అయినా చెట్టు కూకటి వేళ్ళతో సహా పేకిలి భవనం పై పడే అవకాశం ఉందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు, పెనుగాలులు కారణంగా ఒరిగిన భారీ వృక్షం, రోజు రోజుకు భవనంపైకి వంగుతున్నది. 1914 సంవత్సరం అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం నూగూరు తాలూకా కేంద్రమైన వెంకటాపురంలో తెల్ల దొరలు బస చేసేందుకు, అప్పటి ఇండియన్ సివిల్ సర్వీస్ ఐ.సి.ఎస్. అధికారి విన్ బోస్,అతిథి గృహంతో పాటు, తాలూకా రెవిన్యూ తాసిల్దార్ కార్యాలయాన్ని నిర్మించారు. సుమారు ఎకరం పైగా విస్తీర?ంలో అతిథి గృహం నిర్మించి, ఎకరం ఆవరణలో వంద సంవత్సరాల క్రితమే, చల్లని నీడనిచ్చే, చెట్లను పెంచారు. వందేళ్ళ క్రితమే నాటిన చెట్లు నేటి వటవృక్షాలుగా మారాయి. బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన అతిథి గృహం చెక్కుచెదరకుండా, అతిథులకు, ప్రభుత్వ అధికారులు బస చేసేందుకు డబల్ బెడ్ రూములతో సేవలందిస్తున్నది. రెండు పర్యాయాలు పైకప్పు తీసివేసి మరమ్మతులు నిర్వహించారు. వెంకటాపురం పట్టణ నడి బొడ్డున ఉన్న ప్రభుత్వ అతిథిగలం, మరియు ఆవరణ లోని చెట్ల నీడ కింద వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు సేద తీరుతుంటారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న చారిత్రాత్మకమైన బ్రిటిష్ కట్టడంగా,ఉన్న అతిథి గృహం, రెవెన్యూ కార్యాలయం భవనాలను కేంద్ర ప్రభుత్వ పురావస్తు శాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ లు, దశాబ్దాల క్రితమే బ్రిటిష్ కాలం నాటి కట్టడాలను ఫోటో, మరియు వీడియోగ్రఫీ లో నిక్షిప్తం చేసి, రికార్డులలో నమోదు చేశారు. బ్రిటీష్ ప్రభుత్వ హయాంలో, భద్రాచలం లో ఒక అతిథి గృహం, ఆంగ్లేయులు నిర్మించగా, అక్కడనుండి వంద కిలోమీటర్ల దూరంలోని, వెంకటాపురంలో మరో అతిథిగృహాన్ని, నిర్మించారు. ఎంతో ప్రాధాన్యత పేరు ప్రతిష్టలు కలిగిన అతిథి గృహం పై చెట్టు కూలితే అతిథి గృహం ధ్వంసం మయ్యే అవకాశం ఉందని, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి, ప్రమాద భరితంగా ఉన్న చెట్లు తొలగించి, బ్రిటిష్ కాలం లో నిర్మించిన అతిథి గృహాన్ని కాపాడాలని, ములుగు జిల్లా కలెక్టర్ కు, ఆర్ అండ్. బి. ఇంజనీరింగ్ఉన్నతాధికారులకు, పత్రికా ముఖంగా ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన ఈసీ,!!

**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 26 (పల్లె వెలుగు )** తెలంగాణలో స్థానిక సంస్థలకు ఎన్నికలు ఇప్పటి వరకే జరగాల్సి ఉంది. కానీ ప్రజావ్యతిరేకత, ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ సర్కార్ ఎన్నికలు నిర్వహించేందుకు భయపడుతోంది. ఎన్నికలకు జంకుతుండటంతో ప్రస్తుతం పంచాయితీల్లో ప్రత్యేక అధికారుల పరిపాలన ఇంకా సాగుతోంది. కొన్ని నెలలుగా పంచాయితీల్లో పాలన కుంటుపడింది. పంచాయతీలు అభివృద్ధి నోచుకోకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందరరేగా ఈసీ కీలక ఆదేశాలు జారీ చేసింది.గ్రామ పంచాయతీ ఎన్నికలపై కసరత్తు ప్రారంభించింది. ఈ సందరరేగా ఓటర్ జాబితాపై ఓ కీలక ప్రకటన చేసింది. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణఖు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు ఈసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఓటర్ల డ్రాఫ్ట్ రూపకల్పనతో పాటుగా తుది ఓటర్ల జాబితా విడుదల ఇలా మొత్తం ప్రక్రియకు ఈసీ షెడ్యూల్ రిలీజ్ చేసింది.

**తేదీలు కార్యాచరణ** 28 ఆగస్టు డ్రాఫ్ట్ రూపకల్ప 29 ఆగస్టు జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అధికారుల సమావేశం 30 ఆగస్టు మండల స్థాయిలో రాజకీయ పార్టీలప్రతినిధులతో ఎంపీడీఓల సమావేశం 28 ఆగస్టు నుంచి 30 ఆగస్టు వరకు గ్రామీణ అసెంబ్లీ ఓటర్లు, వార్డుల వారీగా ఓటర్ల రీఅరెంజ్మెంట్ చేయడం. 31 ఆగస్టు జిల్లా పంచాయతీ అధికారి అభ్యంతరాలు 2 సెప్టెంబర్ గ్రామపంచాయతీ ఓటర్ల తుది జాబితా విడుదల





## పంచాయతీ కార్యదర్శుల టర్మినేషన్ - సస్పెన్షన్- చార్జెస్ లను ఉపసంహారించుకోవాలి

**జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు , జిల్లా జేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో 25 ఆగస్టు. (నంది పత్రిక)**

ఇటీవల జిల్లాలో టర్మినేషన్ ఓ ఫీ ఏస్ లను సస్పెండ్ అయిన పంచాయతీ కార్యదర్శులను చార్జెస్ లను వెనక్కు తీసుకోవాలని జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు. జిల్లా జేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలసి వినతిపత్రం సమర్పించారు ఈ సందరరేగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ గత రెండు సంవత్సరముల నుండి సర్పంచులు లేకపోయినప్పటికీ గ్రామాలకు మెయింటెనెన్స్ కోసం ఎటువంటి నిధులు రాకపోయినప్పటికీ శానిటేషన్ వీధి దీపాలు ఇతర గ్రామపంచాయతీ నిర్వహణ ఖర్చులు పంచాయతీ కార్యదర్శులు తమ జేబుల నుంచి పెట్టుకొని గ్రామాలలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా కృషి చేస్తున్నారనీ తెలిపారు దానితో పాటుగా ఇందిరమ్మ ఇండ్లు ,ఎల్ఆర్ఎస్ ,మిషన్ భగీరథ , అన్ని రకాల సర్వేల్లో పాల్గొంటూ ప్రభుత్వ లక్ష్యాలు నిర్వహించడంలో కీలకపాత్ర వహిస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీపతి బాపూరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్న మల్లయ్య, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి శ్రావణ్ కుమార్, లక్షెట్టిపేట యూనిట్ అధ్యక్షులు గోళ్ళ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు పూదరి నరేందర్, కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పల్లె వెలుగు

బుధవారం 27-08 -2025

## మట్టిగణపతిని పూజించండి, పర్యావరణాన్ని పరిరక్షించండి



ప్రొద్దుటూరు ఆగష్టు26 వినాయచవితి పర్వదినం సందర్భంగా స్టార్ ఫౌండేషన్ స్వఛరేధ సంస్థ ఆధ్వర్యంలో, స్నాక్ సిటీ కేఫ్ వారి సహకారంతో 200మట్టి విగ్రహాలను పంపిణి చేసి పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములవ్వాలని, కులమతాలకు అతీతంగా ముస్లిం యువకులు చేస్తున్న ఈకార్యక్రమం అంద ృరికి ఆదర్శమని వారిని అభినందించిన మాజీ మున్సి పల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సిరాజుద్దీన్, చలపతి, కలిమ్, సమీర్, ధీరేంద్ర,నాగరాజు వార్డు నాయకులు ప్రతాపరెడ్డి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే నిర్వహణ.




కేసముద్రం, ఆగస్ట్ 26(పల్లె వెలుగు ✓):కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్, కళాశాలలో మంగళవారం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఘనంగా ఫ్రెస్సెస్ డే నిర్వహించి స్వాగతం పలికారు. కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, సభాధ్యక్షులు ప్రిన్సిపాల్ పరిమి నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ చక్కటి విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన డాన్సులు, పాటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, చంద్ర మోహన్, యాకయ్య, కృష?, శ్రీదేవి, శ్వేత, ప్రవళిక, అరుణ, పార్థసారధి, ఫిజికల్ డైరెక్టర్ లలిత, నర్సయ్య, సోమయ్య, రమేష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి.. పీఠాధిపతి డి.ఎస్.పి మరియు సిఐ

ఆత్మకూరు ఆగస్టు26 వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజలు రసాయనాలతో రంగు లద్దిన వినాయకుల ను కాకుండా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మట్టి వినాయకులను వాడాలని డి.ఎస్.పి, రామాంజి నాయక్,సిఐ, రాము, ఎస్ ఐ,వెంకట నారాయణ రెడ్డి , లు అన్నారు. మంగళవారం గౌడు సెంటర్ సమీపంలోని కిరాణం జనరల్ స్టోర్ నిర్వాహకులు శేగు బ్రదర్స్ కిరణ్ కుమార్, చంద్ర ప్రకాష్, లు వినాయక చవితిని మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు, ముఖ్య అతిథులుగా శారదజ్ఞానపీఠాధిపతులు శివయోగేంద్ర,, సరస్వతి స్వామి, డి.ఎస్.పి, సిఐ, ఎస్సై హాజరై 1000, మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ద ృష్టిలో ఉంచుకొని రసాయనలతో తయారు చేసే విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు, పర్యావరణంతో జీవకోటి మనుగడ ఆధారపడి ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరు ద ృష్టిలో ఉంచుకొని పర్యావరణాన్ని దెబ్బతీసే విగ్రహాలను బదులుగా మట్టి విగ్రహాలను వాడాలని అన్నారు. ఇలాంటి మరెందరో ముందుకు వచ్చి మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించి వాటిని పూజించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు నరహరి సత్యం, నరహరి బాలయ్య, సుబ్బరామయ్య, సత్యం, ఆవుల రెడ్డి, వాసుదేవ రెడ్డి, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలనుఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 26 ( పల్లె వెలుగు ) విద్యార్థులు జీవితం లో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధనకు ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. విద్యార్థులకు సూచించారు. మంగళ వారం కన్నాయిగూడెం మండలం లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందరరేగా కలెక్టర్ 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు ఒకే తరగతి గతిలో కూర్చబెట్టి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. అప్పటికే 10 తరగతిలో ఉపాధ్యాయుడు సోషల్ స్టడీస్ బోధిస్తుండడంతో ఆ పాఠానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. విద్యార్థుల తల్లిదండ్రుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. సమస్యలేవైనా వాటిని అధికారుల ద ృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం కలెక్టర్ కన్నాయిగూడెం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి , ఆరోగ్య కేంద్రంలోని జనరల్ ఇన్ పేషెంట్ వార్డు, ల్యాబ్ టెక్నీషియన్ గదిని పరిశీలించారు.ఈసందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఉద్యోగులు నిర్దేశిత, హెడ్-క్వార్టర్లలో ఉండి, ప్రజల అనారోగ్య సమస్యలు, వర్షకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి , సేవలు అందించాలని, జనరల్ ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని, వైద్యాధికారి, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవల పట్ల ఆరా తీశారు. జనరల్ ఓపి రిజిస్టర్ ను పరిశీలించి, ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు ఎంతమంది వస్తున్నారని, జ్వరంతో వచ్చిన ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు చేయాలని, వర్షా కాలానికి సరిపడే మలేరియా డెంగ్యూ ఆర్ డి టి కిట్లు మరియు మందులు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని, లేని ఎడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్



పెట్టి మందులనుసమకూర్చుకోవాలనివైద్యాధికారునికిసూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ, ఎం పి డి ఓ సాజిద, హెడ్మాస్టర్ రాజ శేఖర, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుడు డాక్టర్ అభినవ్, ఉపాధ్యాయులు నరేష్, కోటయ్య, లక్ష్మయ్య , విద్యార్థులు, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## కేంద్రీకృత అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమం

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 26 ( పల్లె వెలుగు ) కన్నాయిగూడెం మండలంలోహెచ్ డి ఎఫ్ సిమరియు వ ృత్తి ఆధ్వర్యంలో వెనుకబడిన ప్రాంతాల అభివ ృద్ధి కార్యక్రమంలో భాగంగా కేంద్రీక ృత అభివ ృద్ధి ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, హెచ్ డి ఎఫ్ సి నుండి రీజినల్ లీడ్ అమిత్ నాందేవ్ , హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు జోనల్ హెడ్ కరుణాకర్ రెడ్డి,క్లస్టర్ హెడ్ రాజేష్ అరెలి , హెచ్ డి ఎఫ్ సి, సీస్సార్ మేనేజర్ ఆసియా,ఇతర అధికారులు వ ృత్తి నుండి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గిరిధర్ గౌడ్,సీనియర్ మేనేజర్ తహసీన , వెంకటేశ్వర్లు , ప్రాజెక్టు మేనేజర్ మధుకర్ మరియు ఇతర సిబ్బంది , మండల వ్యవసాయాధికారి, స్పెషల్ ఆఫీసర్లు , ఎంపీడీఓ , ఇతర మండల అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం ద్వారా మండలంలో 14 గ్రామాల రైతులు 150 మంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఐపీఎం పద్ధతిలో పంటలు పండించటం మరియు బయోరిసోర్స్ సెంటర్ ఏర్పాటు చేసి రైతులకు బయోలాజికల్ ఫర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్ అందించటంతో పాటు భూమి ఆరోగ్యం పంట ఆరోగ్యం రైతుల ఆరోగ్యం పెంపొందించటానికి ఈ ప్రాజెక్ట్ ఉపయోగించబడుతుంది

## వాజేడు నాగారం ఉన్నత పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలు తయారీ.




వెంకటాపురం నూగూరు ఆగస్టు 26 ( పల్లె వెలుగు ) పర్యావరణానికి హాని చేయని ప్రకృతి హితమైన వినాయక విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి, విద్యార్థులకు పంపిణీ చేశారు. ములుగు జిల్లా వాజేడు నాగారం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రక ృతి హితమైన విగ్రహాలను ఉపాధ్యాయుల పర్యవేక్షణలో తయారు చేశారు. క ృత్రిమ విషపూరిత రసాయన రంగులచే తయారుచేసిన విగ్రహాలు వాడుట వలన, వాతావరణ కాలుష్యం,జల కాలుష్యం,వాయు కాలుష్యం కలిగే అవకాశాలు ఉన్నాయని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్,చల్లగురుగుల మల్లయ్య, వెంకట రమణ,రంగు ఆనంద్, పోరిక రవి కుమార్,బొగ్గం కుమార్ బాబు,కంచు ప్రభాకర్,షిండే రాజేష్,కోకిల శ్రీ రంగం,జర్పుల వస్య తదితరులు పాల్గొన్నారు.

## వాజేడు నాగారం ఉన్నత పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలు తయారీ.



వెంకటాపురం నూగూరు ఆగస్టు 26 (పల్లె వెలుగు పర్యావరణానికి హాని చేయని ప్రక ృతి హితమైన వినాయక విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి, విద్యార్థులకు పంపిణీ చేశారు. ములుగు జిల్లా వాజేడు నాగారం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రక ృతి హితమైన విగ్రహాలను ఉపాధ్యాయుల పర్యవేక్షణలో తయారు చేశారు. క ృత్రిమ విషపూరిత రసాయన రంగులచే తయారుచేసిన విగ్రహాలు వాడుట వలన, వాతావరణ కాలుష్యం,జల కాలుష్యం,వాయు కాలుష్యం కలిగే అవకాశాలు ఉన్నాయని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్,చల్లగురుగుల మల్లయ్య, వెంకట రమణ,రంగు ఆనంద్, పోరిక రవి కుమార్,బొగ్గం కుమార్ బాబు,కంచు ప్రభాకర్,షిండే రాజేష్,కోకిల శ్రీ రంగం,జర్పుల వస్య తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన ....జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 26 ( పల్లె వెలుగు ) వినాయక చవితి సందరరేగా వినాయక విగ్రహాల తయారీలో క ృత్రిమ రంగులు,రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికిగురవుచున్నాయని, అందుచే క ృత్రిమ రంగులు, రసాయనాలతో చేసినవిగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జితో కలసి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు.ఈసందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికిఅనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈకార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చెరువుల్లో మట్టి మేటలనితొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందరరేగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోరారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, కాలుష్య నియంత్రణ మండలి ఏ ఈ ఎం సుభాష్ నాయక్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ముత్యం ధార జలపాతం వద్ద తప్పిపోయిన వరంగల్ యువకుడు.

### - రాత్రంతా అడవిలో గాలింపు.

### - సురక్షితంగా కాపాడిన ఫారెస్ట్ శాఖ అధికారులు.

ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 26( పల్లె వెలుగు ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని,వీరభద్రవరంముత్యం ధార జలపాతం ను పర్యటకుల సందర్శనలను అటవీ శాఖ నిషేధించింది. వీరభద్రారం వద్ద అడవికి వెళ్లే మార్గాలను మూసివేసి ఫారెస్ట్ శాఖ కాపలా తోపాటు నిఘాను ఏర్పాటు చేసి, సిబ్బంది తో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ప్రమాదకరమైన అడవిలో ఉన్న జలపాతం సందర్శను కొంతమంది, పట్టణ ప్రాంత యువకులు ఫారెస్ట్ శాఖ అధికారులు, సిబ్బంది కళ్ళు కప్పి దొంగ దారిన జలపాతం సందర్శిస్తూ, అడవిలో తప్పిపోయి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ నగరానికి చెందిన అబ్రర్ హుస్సేన్ అనే యువకుడు, వీరభద్రవరం నిషేధిత ముచ్చందార జలపాతానికి సోమవారం ఒక్కడే వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో కాలుజారి బండలపై పడటంతో స్వల్పంగా గాయపడ్డాడు. స్వల్పంగా గాయాలయ్యాయి. అప్పటికే బాగా చీకటి పడటంతో, అడవిలో నుండే డయల్ హండ్రెడ్ కు ఫోన్ చేసినట్లు సమాచారం. ఈ మేరకు వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ అధికారులకు డయల్ 100 నుండి సమాచారం వచ్చింది. ఈ మేరకు వెంకటాపురం ఫారెస్ట్ డివిజనల్ అధికారి ధ్వాలియా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్. వంశీక ృష?, ఆయా సెక్షన్ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు సిబ్బందిని అప్రమత్తం చేశారు. తప్పిపోయిన యువకుడు అబ్రర్ హుస్సేన్ ఫోన్ లొకేషన్ ఆధారంగా, చీకట్లో అడవిలో సిబ్బంది తెల్లవారులు గాలింపు చేశారు. చిట్ట చివరకు మంగళవారం వేకువజామున తప్పిపోయినపోయిన వరంగల్ యువకుడు సురక్షితంగా, క్షేమంగా వెంకటాపురం ఫారెస్ట్ గెస్ట్ హౌస్ తరలించారు. వాటర్, ఆహారం అందించి, ప్రథమ చికిత్స నిర్వహించి, యువకుడి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. అటవీ శాఖ నిషేధించిన జల పాతాన్ని సందర్శించి, తప్పిపోయిన అబ్రర్ హుస్సేన్ వరంగల్ లో బతప్పిపోయి పూర్తి చేసి పీజీ చదివేందుకు ప్రిపేర్ అవుతున్నట్లు సమాచారం. కాగ గత నెలలో మహితాపురం నూగురు జలపాతాన్ని వరంగల్ ప్రాంతానికి చెందిన ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు అడవిలో తప్పిపోవడంతో, డయల్100 సమాచారంతో పోలీస్ శాఖ, అటవీ శాఖ సంయుక్తంగా అడవిలో గాలించి సురక్షితంగా కాపాడారు. సందర్శను నిషేధించిన, దొడ్డి దారిన ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు అడవిలో తప్పిపోయి వార్తలు బ్రేకింగ్ న్యూస్ గా రాష్ట్రవ్యాప్తంగా మీడియా మాధ్యమాలలో ప్రసారాలు జరిగాయి. అటవీ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా గాలింపులతో ప్రాణాపాయం నుండి సురక్షితంగా ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థుల బయటపడ్డ సంఘటన మరువక ముందే,వీరభద్రవరం ముత్యం ధార యువకుడి సంఘటన వెలుగులోకి వచ్చింది. నిషేధిత జలపాతానికి యువకుడిని కాపాడేందుకు ,రాత్రంతా అడివిలో అధికారులు, సిబ్బంది గాలింపుతో సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ఎఫ్. డి.ఓ. ధ్వాలియా పర్యవేక్షణలో, వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్. వంశీక ృష? ఆధ్వర్యంలో అడవిలో గాలింపు కోసం, అధికారులను సిబ్ందిని అప్రమత్తం చేశారు. సెక్షన్ ఆఫీసర్లు దేవయ్య, శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పవన్ హర్ష, పాలెం బీట్ ఆఫీసర్ శేషు,మరియు బేస్ క్యాప్ సిబ్బంది, తప్పిపోయిన వరంగల్ యువకుడిని క్షేమంగా బయటికి తీసుకువచ్చి కాపాడంపట్ల పలువురు వారిని అభినందిఃచారు.



## మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్.



కేసముద్రం, ఆగస్ట్ 26 పల్లె వెలుగు పర్యావరణ హితం కోసం అందరూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని కేస ముద్రం మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి పిలుపునిచ్చారు. మంగళ వారం కేసముద్రం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. బుధవారం కూడా మున్సిపాలిటీ పరిధిలోని పార్వతీ బుక్ షాప్ ముందు అందరికీ పంపిణీ చేస్తామని కమిషనర్ తెలిపారు. మట్టి గణపతులనే పూజించి వాతావరణం కాలుష్యం కాకుండ చూసుకోవలిసిన బాధ్యత అందరి పైన ఉందని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్స్, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను సాధికారత వైపు మరలించాలి:ఎంపీడీవో క్రాంతి

### నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయాలి:ఎంఈఓ కాలేరు యాదగిరి.

కేసముద్రం, ఆగస్టు 26(పల్లె వెలుగు ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి నిరక్షరాస్యుల సంఖ్యను గణనీయంగా తగ్గించి, ప్రజలను సాధికారతవైపు మరలించాలని కేసముద్రం ఎంపీడీవో క్రాంతి కోరారు. మంగళవారం కేసముద్రం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి అధ్యక్షతన కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ నందు అండర్ స్టాండింగ్ లైఫ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ ఏ సొసైటీ (యుఎల్ఎల్ఏఎస్) శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో క్రాంతి మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమాన్ని సక్రమంగా అమలుపరిచి 2027 వరకు నిరక్షరాస్యతను నిర్మూలించాలని కోరారు. నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని మండల విద్యాధికారి కాలేరు యాదగిరి అన్నారు. ఎంఈఓ కాలేరు యాదగిరి ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి, వయోజన విద్య ప్రాముఖ్యత అందులో ఉపాధ్యాయుల, వివోఏ ల భాగస్వామ్యం గూర్చి వివరించారు. అదేవిధంగా గ్రామస్థాయిలో వాలంటరీ టీచర్లకు శిక్షణను సమర్థవంతంగా ఇచ్చి ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం బందెల రాజు, ఏపిఎం క ృష?మూర్తి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీసీ లు, వివోఏ లు, సీఆర్పిలు పాల్గొన్నారు.



## ములుగు జిల్లా రైతు సోదరులకు వ్యవసాయ శాఖ వారి విజ్ఞప్తి.



ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 26( పల్లె వెలుగు ) గత సంవత్సరము ఈ సమయానికి ములుగు జిల్లాలో 10 వేల 20 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేయటం జరిగిందని, ఈ సంవత్సరము 10 వేల 720 మెట్రిక్ టన్ను సరఫరా చేయటం జరిగిందని మంగళ వారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు.రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గార్ల సూచనలు మేరకు ములుగు జిల్లాకి 27వ తారీకు నాడు 500 మెట్రిక్ టన్నులు, 31వ తారీకు నాడు మరొక 500 మెట్లు యూరియా సరఫరా చేయబడుతుంది. అదేవిధంగా సెప్టెంబర్ మాసానికి కావలసినటువంటి 4,000 మెట్రిక్ టన్లు ములుగు జిల్లాలో రైతు సోదరులకు సరఫరా చేయుటకు ఏర్పాటు చేయటం జరిగింది. కావున రైతు సోదరులు ఎవరూ కూడా యూరియా కొరకు ఆందోళన చెందవద్దని వ్యవసాయ శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాము.

## లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేసిన మార్కెట్ చైర్మన్



కేసముద్రం, ఆగస్ట్ 26(పల్లె వెలుగు ): కల్వల గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గంట సంజీవ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో లబ్ధిదారులు, పంచాయతీ కార్యదర్శి అరుణ్ జ్యోతి, గ్రామ బిల్ కలెక్టర్ కందిపాటి నాగ రాజు, గ్రామ కాంగ్రెస్ నాయకులు గండి శ్రీనివాస్, పెరుమాండ్ల ఎల్లగౌడ్, కొమ్మాల జయిందర్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ గ్రామాధ్యక్షుడు బొగ్గుల నాగయ్య, పెదగాని రవి, దినేష్, యుగేందర్, గ్రామ రేషన్ డీలర్లు రాజయ్య, ఉప్పలమ్మ, రమేష్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com